వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
గురువారం 16, జనవరి 2025 | 16 పేజీలు



# తరలి వచ్చిన భక్తులు... ఉప్పొంగిన జాతర



16లో.. కన్నుల పండుగగా కొనసాగిన చెన్నకేశవస్వామి జాతర





## సల్లంగా సూడు.. మైలార్ దేవుడా

# మల్లేడొస్తం

స్వామివారిని దర్శించుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి,మాజీ ఎమ్మెల్యే నన్నపునేని

ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన మార్నేని వంశస్తుల పెద్దబండి రథం, ఒంటిమామిడిపల్లి, నాగపురం, లక్ష్మీపురం రైతుల ప్రభ బండ్లు

ఆలయం చుట్టూ ప్రదక్షిణలో డీజే నడుమ కేరింతలతో చిందులేసిన యువత

పోలీసులు, ఆయా శాఖల అధికారుల సేవలు బేష్

ఐనవోలు, ప్రభాతవార్త : ఐలోని మల్లన్న దండాలో మమ్మేలు మా స్వామి సల్లంగా సూడు.. కోరిన కోర్కెలు తీరితే కోడెను కడతాం.. గండాలు తీరితే గండ దీపం పెడతాం.. పంటలు పండితే పట్నాలు వే స్తాం పిల్లజెల్లా సల్లంగుంటే మల్లెడొ చ్చి శేవలు తీస్తామంటూ సంక్రాంతి పర్వదినం రోజున ఐలోని శ్రీ మల్లి కార్జున స్వామి వారిని భక్తులు వేడుకున్నారు. తెలంగాణ జానపదు లజాతరగా పేరుగాంచిన ఐలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు (జాతర)కు మకర సంక్రాంతి రోజున రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించు కున్నారు. దేవుణ్ణి పూనుతూ వల్లు బండపై భక్తులు వరం పట్టారు. గజ్జల లాగులు,చేతిలో శూలం అల్లిన దుస్తులను ధరించి శివ సత్తులు భక్తి తన్మయత్వంతో సర్వం మల్లన్నను తపిస్తూ శివం పూనకా లతో ఊగుతూ గంతులు వేస్తూ తమ భక్తిని చాటారు.

2 లో..

## ఇందిరమ్మ ఇండ్లకు

# రంగం సిద్ధం..




**అర్హులకు ఇచ్చేందుకు నిర్ణయం..**

**పేదరికాన్ని బట్టి ర్యాంకుల కేటాయింపు..**

**పూర్తయిన విచారణ ప్రక్రియఈనెల 21 నుంచి 25 వరకు గ్రామ సభలు..**

**యాప్ ద్వారా రూపొందించనున్న జాబితా..**

హన్మకొండ బ్యూరో,ప్రభాతవార : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కటొక్కటిగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుంది. ఆరుగ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకం, గృహ జ్యోతి పథకం అమలు జరుగుతుంది. ఈ నేపథ్యంలో మరో నాలుగు గ్యారెంటీలను అమలు చేసేందుకు ప్రభుత్వము రంగం సిద్ధం చేస్తుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తయింది. గ్యారెంటీలను అమలు చేయకపోతే ప్రజల నుండి వ్యతిరేకత, విమర్శలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే ఈనెల 26న ప్రతిష్టాత్మకమైన పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఈ విషయమై స్పష్టత ఇచ్చారు. ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రభుత్వము ప్రకటించింది.

2 లో..



## అర్హులందరికి రేషన్ కార్డులు చేరేలా

# పటిష్ట కార్యాచరణ



16లో..

జనవరి 26 నుంచి నాలుగు నూతన పథకాల అమలు

16 నుండి 20 వరకు గ్రామ సభలకు జిల్లా ప్రజలు సహకరించాలి

జిల్లా ప్రజలు ఎలాంటి అపోహలను నమ్మొద్దు

కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు.

నెంబర్ 1800 425 7109 ని సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు

జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.

ములుగు, జనవరి 15, ప్రభాతవార్త: అర్హులందరికి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు చేరేలా పటిష్ట కార్యాచరణ, 16 నుండి 20 వరకు నిర్వహించనున్న గ్రామ సభలకు జిల్లా ప్రజలు సహకరించేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రభుత్వం..

## 18న జవహర్ నవోదయ

# విద్యాలయ అర్హత పరీక్ష



16లో..

జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ టౌన్, ప్రభాతవార్త : 2025-26 సంవత్సరానికి గాను ఆరవ తరగతిలో 80మంది విద్యార్థుల ప్రవేశాలకు జవహర్ నవోదయ విద్యాలయ అర్హత పరీక్షను ఈనెల 18న ఉదయం 11:30 గంటలకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్బాషా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు జిల్లాలోని ఆయా పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటుకు పకడ్బందీగా చర్యలు చేపట్టామని, పరీక్ష కేంద్రాల పర్యవేక్షణకు..

# సల్లంగా సూడు.. మైలార్ దేవుడా మల్లెదొస్తం

మొదటిపేజీ తరువాయి

ఆలయ పరిస రాల్లో శివనామస్మరణతో శివసత్తుల పూనకాలు,డోలువాయిద్యాలు,డమరుక నాదాలతో ఆలయ ప్రాంగణమంతా మార్మోగింది. భక్తులు బోనాలు చేసి ఎల్లమ్మ దేవతకు, స్వామివారికి భక్తిశ్రద్ధలతో నైవేద్యం సమర్పించారు. మొక్కులో భాగంగా భక్తులు టెంకాయ బంధనం కట్టారు.ఒగ్గు పూజారులు పట్నాలు వేసి స్వామి వారి కళ్యాణం జరిపి మల్లన్న కథ చెప్పారు.బోనాలపై దీపాలు వెలిగించి శివతాండవం చేస్తూ ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు. స్వామివారిని దర్శించుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి,మాజీ ఎమ్మెల్యే నన్నపునేని... సంక్రాంతి పర్వదినమను పురస్కరించుకొని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కుటుంబ సమేతంగా,మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ లు స్వామి వారిని దర్శించుకోగా ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు, అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్నాక శేష వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. వీరి వెంట నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి రవీందర్రావు,మాజీ ఎంపీపీలు తంపుల మోహన్,అప్పారావు,బిఆర్ఎస్ నాయకులు ఉస్మాన్ అలీ,కడదూరి రాజు,బరిగెల సదానందం, తుళ్ల కుమారస్వామి తదితరులున్నారు.అలాగే వరంగల్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉప కమిషనర్ సంధ్యారాణి,సహాయ కమిషనర్ సునీతలు బుధవారం ఆలయ ఈవోతో కలిసి జాతర నిర్వహణను పర్యవేక్షించారు. ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పెద్ద బండి(రథం)ప్రభ బండ్లు... ప్రతి ఏటా మార్నేని వంశస్తులు శ్రీ మల్లికార్జునస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సంక్రాంతి రోజున పెద్ద బండి (రథం) కట్టడం ఆనవాయితీ.అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర కోపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు,మాజీ ఎంపీపీ మధుమతి దంపతుల స్వగృహంలో పూజల అనంతరం పెద్ద బండి రథాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు.పురవీధుల గుండా డప్పు చప్పులు,డీజే నడుమ మహా నివేదనతో ఆలయానికి బయలుదేరి వస్తున్న రథానికి మహిళలు మంగళ హారతులు పడుతూ కొబ్బరికాయలు కొడుతూ స్వాగతం పలికారు.పెద్ద బండిని చూడడానికి భక్తులు,యువకులు, భారీగా తరలివచ్చి రథం ఆలయం చుట్టూ ప్రదక్షణ చేస్తుండగా డీజే నడుమ యువకులు కేరింతలతో చిందులేశారు.పెద్ద బండి రథాన్ని తీసుకొచ్చిన టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావును



ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు శాలువాతో సత్కరించారు. ఆయా శాఖల అధికారుల సేవలు బేష్.. స్వామివారి జాతరకు లక్షలాదిగా తరలించిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు,ఆయా శాఖల అధికారులు తగు ఏర్పాట్లు చేసి సేవలు అందించారు.భక్తుల శాంతి భద్రతలను కాపాడుటకు వరంగల్ సిపి అంబర్ కిషోర్జా, ఈస్ట్ జోన్ డిసిపి పులిగిల్ల రవీందర్, మామునూర్ ఏసిపి తిరుపతి, పర్వతగిరి సీఐ రాజగోపాల్, స్థానిక ఎస్సై పస్తం శ్రీనివాస్ నేతృత్వంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా సేవలు అందించారు.





# ఇందిరమ్మ ఇండ్లకు రంగం సిద్ధం..

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు ప్రజాపాలనలో దరఖాస్తులు కూడా స్వీకరించిన సంగతి తెలిసిందే. దరఖాస్తు దారుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేశారు. అందుకు అనుగుణంగా విచారణ కూడా చేస్తున్నారు. గ్రామాల్లో ఎంతోమంది పేదలు ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ గృహాలు ఇస్తామని లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేదు. నిర్మించిన గృహాలు నేటికీ నిరుపయోగంగానే ఉన్నాయి. దీంతో పేదలు కొంతకాలంగా ప్రభుత్వ గృహాల కోసం ఎదురుచూస్తున్న క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ గృహాలు మంజూరు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించింది. ఒక్కొక్క నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ గృహాలు కేటాయిస్తూ నిర్ణయించింది. అందులో భాగంగానే ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి అధికారులు విచారణ చేశారు. వివరాలను యాప్ లో రూపొందించారు. విచారణ కూడా పూర్తయింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 నియోజకవర్గాలలో విచారణ చేసి వివరాలను యాప్లో రూపొందించి జాబితాలను సిద్ధం చేశారు. ప్రభుత్వము నిర్ణయించిన ప్రకారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొదట విడతగా 45 వేల ఇళ్లు అర్హులైన వారికి కేటాయించాల్సి ఉంటుంది. ఒక్కొక్క ఇంటికి ఐదు లక్షల రూపాయలు అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపథ్యంలో ర్యాంకుల ప్రకారము అర్హులైన పేదలకు ఇందిరమ్మ గృహాలు కేటాయించేందుకు ప్రభుత్వము నిర్ణయించింది. గృహాల కేటాయింపు లో పారదర్శకత పాటించేలా చర్యలు తీసుకుంటున్నారు. దరఖాస్తులను మాన్యువల్ గా కాకుండా మొబైల్ యాప్ ద్వారా సమగ్ర విచారణ జరిపి ప్రాథమిక జాబితాలను సిద్ధం చేశారు. యాప్ లో ఏడు రకాల ప్రశ్నలను నిక్షిప్తం చేశారు. దరఖాసుదారుల గృహాలకు వెళ్లి వివరాలను క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా యాప్ లో పొందుపరిచారు. పేదలు ఎవరు, ఇందిరమ్మ గృహం అవసరమా తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని జాబితాలను సిద్ధం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో దాదాపు విచారణ ప్రక్రియ ముగిసింది. ఏడు ప్రశ్నల ప్రకారం పేదరిక స్థాయి గుర్తిస్తారు. అందుకు అనుగుణంగా ర్యాంకులను కేటాయిస్తారు. ర్యాంపుల ఆధారంగా ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది. ఈనెల 21 నుంచి 25 వరకు గ్రామ సభల్లో రూపొందించిన జాబితాలపై చర్చ జరుగుతుంది. ఆ తర్వాత లబ్ధిదారుల కు ఇందిరమ్మ గృహాలు కేటాయిస్తూ నిర్ణయిస్తారు. గృహాలు తప్పనిసరి అనుకున్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నారు. పలు కోణాల్లో అధికారులు విచారణ చేసి యాప్ లో పొందుపరిచిన అంశాల ప్రకారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. లబ్ధిదారుల సామాజిక ఆర్థిక పరిస్థితులను పరిగణలోకి తీసుకొని యాప్ లో ర్యాంకులు కేటాయిస్తారు. రూపొందించిన ఏడు ప్రశ్నలు పేదరికం నిర్ధారించేందుకు దోహదపడుతుంది. దరఖాసుదారుడు కి గృహం ఉన్నప్పటికీ ఎలాంటి గృహం పెంకుటిల్ల, డాబా, ఆదాయము, వృత్తి తదితర వివరాలను ధ్రువీకరిస్తారు. ఆధార్ కార్డు ప్రకారం గతంలో గృహము పొందారా, కుటుంబాల ఆర్థిక పరిస్థితిని సైతం తెలుసుకుంటారు. ఇంటి పన్ను ఆదాయ పన్ను వాహనాలు, బ్యాంకు రుణాలు పొందారా తదితర అంశాలను గుర్తిస్తారు. పట్టాదారు పాస్ పుస్తకం ఉంటే భూమి వివరాలను సైతం తెలుసుకుంటారు. 360 డిగ్రీల కోణంలో వివరాలు సేకరించే అవకాశం ఎక్కువగా ఉంది. అంతేకాకుండా ఉపాధి కూలీలు, సాధారణ కూలీలు, వ్యవసాయ పనులకు వెళ్లే కూలీలు, నిరుపేద వితంతువులు, దివ్యాంగులు, సంపాదన మార్గం లేని వారు, సఫాయి కర్మ చారి ల కు ర్యాంకులు కేటాయిస్తారు. వీరిలో ఎక్కువమంది నిరుపేదలు ఉంటారు కాబట్టి ఎక్కువ ర్యాంకులు పొందవచ్చు. గృహాలను కూడా మంజూరు చేస్తారు. గ్రామాల వారీగా లబ్ధిదారుల జాబితాలను తయారుచేసి ఈనెల 21 నుంచి నిర్వహించే గ్రామ సభల్లో ప్రదర్శిస్తారు. అభ్యంతరాలను స్వీకరిస్తారు. మార్పులు చేర్పులు చేసి గ్రామసభ ఆమోదం పొందుతారు. వివరాలను కేంద్ర ప్రభుత్వానికి సైతం పంపుతారు. జాబితాలో పేర్కొన్న వారికి ఇందిరమ్మ గృహాలు మంజూరు చేస్తారు. జాబితాలను అధికారులు జిల్లా కలెక్టర్లకు పంపగా వారు పరిశీలించిన అనంతరం జిల్లా ఇన్చార్జిమంత్రికి జాబితాలను అందజేస్తారు. ఈనెల 26న ఇందిరమ్మ గృహాల పథకం అమలుకు ప్రభుత్వము శ్రీకారం చుట్టనుంది. గృహాల నిర్మాణం ప్రారంభం కాగానే ముందుగా లక్ష రూపాయలు విడుదల చేయనున్నారు. ఆ తర్వాత పనుల ప్రగతిని బట్టి మిగిలిన పైకం మంజూరు చేస్తారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వం పథకాలను అమలు చేసే విషయంలో వేగం పెంచుతుంది. బీసీలకు స్వయం ఉపాధి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేసింది. సబ్సిడీపై బీసీ కార్పొరేషన్ ద్వారా పథకాల అమలుకు ప్రణాళికలను అధికారులు తయారు చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసే నాటికి పథకాలను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నారు. నిధుల కొరత ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే విమర్శలు వస్తాయనే ఉద్దేశంతో ప్రభుత్వము ఎన్ని అడ్డంకులు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతుంది. విచారణ పూర్తి గావించారు. దరఖాస్తులు పెద్ద మొత్తంలో రాగా నియోజకవర్గానికి 3500 గృహాలు మాత్రమే ప్రభుత్వం ఇవ్వనుంది. మిగిలినవారు రెండో విడత గృహాల కోసం ఎదురు చూడక తప్పదు. కాగా కొత్తగా రేషన్ కార్డుల కోసం పది సంవత్సరాలుగా నిరీక్షిస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో 3,24,158 రేషన్ కార్డులు ఉన్నాయి. సుమారు 30 వేల మంది కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉండగా సాగుకు యోగ్యంగా ఉన్న భూములకు మాత్రమే రైతు భరోసా కింద పెట్టుబడి సాయం ప్రభుత్వము అందించనుంది. ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున ఈనెల 26 నుంచి రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. ప్రభుత్వం ప్రకటించిన విధంగా అర్హులకు రైతు భరోసా అందుతుంది. రైతు కూలీలకు ఏడాదికి 12,000 ఇచ్చేందుకు ప్రభుత్వము నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీంతో ఎంతో మంది యు వ్యవసాయ కూలీలకు ప్రయోజనం చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంది.

# మృతుడి కుటుంబానికి హుసేన్‌నాయక్ పరామర్శ



**గూడూరు, జనవరి 15, ప్రభాతవార్త**

మండలంలోని ఏపూరు గ్రామంలో బొర్రాజు వెంకన్న ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాటోతు హుసేన్‌నాయక్ పరామర్శించారు. మృతుడి తల్లి, భార్య పిల్లలతో మాట్లాడి వారిని ఓదార్చారు. ఆయన వెంట గిరిజనమోర్చా జిల్లా అధ్యక్షుడు మోతీలాల్, మాజీ ఎంపిపి వెంకన్న తదితరులు ఉన్నారు.

# 'మాంజా'నా... మజాకానా...

## అందరినీ గాయాలపాలవుతున్న వాహనదారులు


## ఎన్ని సంఘటనలు జరిగినా అధికారుల తీరు మారదా.?

## మాంజా తగిలి పలువురికి గాయాలు



**కొత్తగూడెం టౌన్, జనవరి 15 – ప్రభాతవార్త:**

చైనా మాంజానా.. మజాకానా... అంటూ అందరినీ హడలెత్తిస్తోంది... పతంగుల సరదా ప్రాణాల మీదకు తీసుకొస్తోంది... గాలిపటాలు ఎగురవేసే దారాలు ఇప్పుడు ప్రాణసంకటంగా మారుతున్నాయి. ప్రభుత్వం నిషేదించిన చైనా మాంజాను వ్యాపారస్తులు గుట్టు చప్పుడు కాకుండా విక్రయించడంతో ఇప్పుడు వాహనదారులు, పాదచారులతో పాటు ఎగురవేసే వారికి కూడా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. నూతన సంవత్సరం జనవరి 1వ తేదీ నుంచి ఇప్పటి వరకు సుమారు పది మంది వరకు జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో ప్రమాదాల బారిన పడిన సంఘటనలు ఉన్నాయి. వరుస సంఘటనలతో జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ప్రజలు భయాందోళన చెందుతున్నారు. తాజాగా బుధవారం నాడు కొత్తగూడెం విద్యానగర్ కాలనీ బైపాస్‌రోడ్డులో బైక్‌పై వెళ్తున్న వారికి పతంగి మాంజ తగిలింది. దీంతో బైక్‌పై వెళ్తున్న పాల్వంచకు చెందిన భూక్యా నవీన్, సుప్రజా దంపతులకు స్వల్ప గాయాలయ్యాయి. అదే విధంగా కొత్తగూడెం పట్టణంలోని సింగరేణి మైదానం చిల్డ్రన్స్ పార్కు మధ్య ద్విచక్రవాహనంపై వెళ్తున్న యువకుడి కాలికి చైనా మాంజా తగిలి తీవ్ర గాయమైంది. ఇది గమనించిన స్థానికులు క్షతగాత్రుడికి ప్రాథమిక చికిత్స అందించి ఆస్పత్రికి తరలించారు. చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరికలు జారీ చేసినా కానీ వ్యాపారస్తుల తీరు మాత్రం మారడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా చైనా మాంజా విక్రయాలను పూర్తిగా నిషేదించాలని ప్రజలు కోరుతున్నారు.



## ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ

రాయపర్తి ప్రభాతవార్త జనవరి 15

రాయపర్తి మండల కేంద్రంలో PHS పాఠశాలలో హనుమాడ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు అట్టహాసంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్న మహిళలు తమ ప్రతిభను ప్రదర్శించారు. సాంప్రదాయ ఆచారాలను, కళాత్మక నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ పోటీలు నిర్వహించబడ్డాయి..విజేతలకు బహుమతులు పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారి దంపతుల చేతుల మీదుగా అందజేసారు.. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. సాంస్కృతిక విలువలు సాంప్రదాయ కళారూపాలను ప్రోత్సహించడం సమాజంలో సానుకూలతను పెంచుతుందని, ముఖ్యంగా మహిళల సృజనాత్మకతకు ప్రోత్సాహం కల్పించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసం పెరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు..కళారూపాల సంరక్షణ ముత్యాల ముగ్గుల వంటి భారతీయ సంప్రదాయ కళల ప్రాధాన్యతను గుర్తించి, భవిష్యత్ తరాలకు అవగాహన కల్పించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలకమని వారు పేర్కొన్నారు..సమాజ సేవలో భాగస్వామ్యం హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న ఈ ప్రయత్నం ఇతరులకు ప్రేరణగా నిలుస్తుందని, సామాజిక సేవలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు..పోటీల్లో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేస్తూ, విజేతల ప్రతిభను ప్రశంసించారు.ఈ కార్యక్రమం స్థానికంగా మంచి స్పందన పొందింది. ఇది కేవలం సాంస్కృతిక కార్యక్రమమే కాకుండా, మహిళల సామర్థ్యాలను వెలికితీసే ప్రయత్నంగా నిలిచింది..ఈ కార్యక్రమంలో మండల నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.



## ఘనంగా మాయావతి జన్మదిన వేడుకలు

పరకాల జనవరి 15 (ప్రభాత వార్త )

బహుజనసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలో పోచమ్మ గుడి నుంచి అంబేడ్కర్ సర్కిల్ మీదుగా ప్రభుత్వ ఆసుపత్రి వరకు ర్యాలీ నిర్వహించారు. ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి శనిగరపు రాజుమాట్లాడుతూ సమసమాజం నిర్మాంచాలన్నా, బహుజనులకు అన్నివిధాల న్యాయం జరగాలన్నా, అణగారిన వర్గాల అభివృద్ధిని చూడాలన్నా బహుజనసమాజ్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. మాయావతి ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి నాలుగు సార్లుగా ముఖ్యమంత్రిగా చేసి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారన్నారు. భూములు లేని నిరుపేదలకు 15 లక్షల ఎకరాల భూములను పంపిణీ చేసి,బీసీలు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు కావడం కోసం కోట్లు ఖర్చుపెట్టి భాగేదారీ భవన్ కట్టించారన్నారు. పూలే అంబేడ్కర్ కాన్షీరాం కలలు కన్నా సమతా సమాజం నిర్మాణం కోసం అహర్నిశలు పనిచేశారన్నారు. మాయావతి నాయకత్వాన్ని బలపరిచి బహుజన్ సమాజ్ పార్టీని గెలిపించి భారత రాజ్యాంగాన్ని బహుజన జాతుల హక్కులను కాపాడుకోవాలని శనిగరపు రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి కోకి చంద్ర, జిల్లా అధ్యక్షుడు పసుల వినయ్,అంబేడ్కర్ నియోజకవర్గ ఇన్చార్జి కర్రె రమేష్, ముత్యాల నరేందర్, పట్టణ అధ్యక్షురాలు మడికొండ రవళి, మండల నాయకులు దుర్గ ప్రసాద్ పసుల బిక్షపతి, మేకల విష్ణు, నాగుల పవన్ కళ్యాణ్, మనోజ్, మారేపల్లి హరీష్,ఈర్ల ప్రశాంత్,ఈర్ల సునీల్,శనిగరపు విశ్వతేజ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల ఉమ్మడి వరంగల్ జిల్లా 2025 క్యాలెండర్ ఆవిష్కరణ.

హన్మకొండ బ్యూరో.. జనవరి 15. ప్రభాత వార్త.

తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం,ఉమ్మడి వరంగల్ జిల్లా 2025 సంవత్సరం గోడ క్యాలెండర్ ను సంఘం కార్యాలయం లో మేన శ్రీను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి హనంకొండ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్బంగా శ్రీ మేన శ్రీను జిల్లా గ్రామీనాభివృద్ధి అధికారి హన్మకొండ మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను ఇంకా విస్తృత పరచాలని, నిరుపేద పద్మశాలి విద్యార్థుల కు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరినారు. ఈ కాలమానాన్ని 2025 ఆవిష్కరణ కార్యక్రమం తెలంగాణ పద్మశాలి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కోడం రవిప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఈగ వెంకటేశ్వర్లు రాష్ట్ర తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమం లో యస్. సి. కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్.బాలరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా ఆర్గనైజషనల్ సెక్రటరీ కొండబత్తుల రాజమోళి , రాష్ట్ర ప్రచార కార్యదర్శి దేవులపల్లి సాయిరాజ్ ,జిల్లా ఉపాధ్యక్షులు బింగి సురేష్ జిల్లా కోశాధికారి ఆడెపు నాగరాజు , కార్యక్రమం లో జిల్లా సంయుక్త కార్యదర్శి గుర్రపు రాజమోళి , జిల్లా ఆర్గనైసింగ్ కార్యదర్శి సిరిమల్లె లింగమూర్తి జిల్లా ప్రచార కార్యదర్శి కోడూరి రమేష్ ,కార్యవర్గ సభ్యులు శ్రీమతి బూర రజిత , మాచర్ల శివప్రసాద,బాసాని రాజకుమార్ ,కుసుమ గురుప్రసాద్ వివిధ శాఖల పద్మశాలి ఉద్యోగులు పాల్గొన్నారు.



## హక్కుల సాధనకై మానుకోట సభను విజయవంతం చేయాలి ..

### వరంగల్ జిల్లా టియూఎఫ్ కో కన్వీనర్ గణేష్

శాయంపేట,జనవరి 15, ప్రభాతవార్త:

ఉద్యమకారులు పెద్దఎత్తున మానుకోట సభకి హాజరై విజయవంతం చేయాలని వరంగల్ జిల్లా కో కన్వీనర్ ఇమ్మిడిశెట్టి గణేష్ ఉద్యమకారులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఎస్వికెకె ఫంక్షన్ హాల్లో టియూఎఫ్ మండల అధ్యక్షుడు ఇమ్మిడి శెట్టి రవీందర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ ఈ నెల 19న జరిగే మానుకోట తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సాధనకై ఏర్పాటు చేసిన ఉద్యమకారుల యాత్రని ఉద్యమకారులు తరలిరావాలని పిలుపునిచ్చారు. రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల హక్కుల కోసం, ఉద్యమకారుల మేనిఫెస్టోలో ప్రకటించిన 250 గజాల ఇంటి స్థలం, ప్రతి నెల 25 వేలు అమలు చేసే దిశగా ఉద్యమాన్ని ఉధృతం చేయాలని ఉద్యమకారులను కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాస్ రెడ్డి,టియుఎఫ్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు గిద్దమూరి సురేష్, పల్లబోయిన సారయ్య,టియుఎఫ్ జిల్లా యూత్ అధ్యక్షులు కొమ్ముల శివ, మండల కోశాధికారి కానుగుల నాగరాజ్, వనం దేవరాజ్, తుమ్మ ప్రభాకర్, బాసాని సాంబమూర్తి, నమిత బాజీ అశోక్, అరికిల్ల వెంకట్, బొంతల నాగరాజ్ పాల్గొన్నారు



## ప్రభుత్వ పథకాల అమలు కు అధికారులు అంకిత భావంతో పనిచేయాలి మున్సిపల్ కమిషనర్ సుష్మ

పరకాల జనవరి 15 (ప్రభాత వార్త )

ప్రభుత్వ పథకాల అమలు కు అధికారులు అంకిత భావంతో పనిచేయాలని పరకాల మున్సిపల్ కమిషనర్ సుష్మ అధికారులను కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల



వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో పరకాల మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నోడల్ అధికారుల పర్యవేక్షణలో నియమించిన వార్డు ప్రత్యేక అధికారులు, బృందాలు సానుకూల దృక్పథంతో, నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. వార్డు సభలను పక్కాగా నిర్వహించాలని, ఈ నెల 16 నుంచి 20 వరకు చేపట్టే క్షేత్రస్థాయి సర్వే లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా పూర్తిచేసి, 21 నుంచి 25 వరకు నిర్వహించే వార్డు సభలు పక్కాగా జరిగే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. డేటా ఎంట్రీ లో తప్పులు దొర్లకుండా చూడాలని, ఫ్లెక్సీ లు, మోలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.వార్డు సభల్లో వచ్చే ఫిర్యాదులపై స్వీకరించాలని, వార్డు సభల నిర్వహణ తేదీలను ఆయా వార్డులో ముందస్తుగా విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు.తదుపరి మున్సిపల్ కార్యాలయంలో ఉద్యోగులకు దిశా నిర్దేశం చేసి కమీషనర్ లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని, ప్రజాపాలన లో దరకాస్తు చేసుకొని లబ్ధిదారుల వివరాలు సేకరించి దరఖాస్తు లు మరలా స్వీకరించి తదనుగుణంగా ఆయా పథకాల క్షేత్ర స్థాయిలో సర్వే, పరిశీలన కోసం నియమించిన బృందాలు అత్యంత పారదర్శకంగా జవాబుదారీగా నిర్వహించాలని అన్నారు. మండల వ్యాప్తంగా నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే గురువారం సాయంత్రం లోగా పూర్తి కావాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలను తూచ తప్పకుండా పాటిస్తూ లబ్ధిదారుల ఎంపిక నిమిత్తం పరిశీలన జనగాలని, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యంలో గౌరీ దేవి పూజ

పరకాల జనవరి 15 (ప్రభాత వార్త )

పరకాల పట్టణంలోని స్వర్ణ గార్డెన్ లో ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యంలో గౌరీ దేవి పూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రముక్యత సూర్య భగవానుడు దక్షిణాయనం నుండి ఉత్తరాయణ పుణ్యకాలం సంక్రాంతి పండగ జరుపుకుంటారని మహిళలు అందరు రవి సంక్రాంతి రోజునే సంక్రాంతి అంటారన్నారు.ప్రతి ఒక్కరూ గౌరీ దేవిని పెట్టుకొని సామూహికంగా గాజుల బండి, పూల బండి, పండ్ల బండి, కూరగాయల బండ్లలో నోముకోన్నారని తెలిపారు. అమ్మ వారిని దీవెనలతో అందరికి శుభం కలగాలని, భోగ భాగ్యములు కలిగి, దేశం, రాష్ట్రం శుభంగా ఉండి పడి పంటలు కలగాలని కోరుకుంటూ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ్నగదెశిరీష, సాయి లత,స్వాతి, కీర్తి, శాంతి, స్వప్న, లిఖిత, రజిని, అర్చన, స్వప్న కుమారి, తదితరులు పాల్గొన్నారు.



# కాటారం వార్త

## మృతురాలి కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ

*మల్హార్ రావు, జనవరి 15, ప్రభాతవార్త*



మండలంలోని పెద్దతుండ్ల గ్రామానికి చెందిన మందపల్లి మదనమ్మ అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబాన్ని బుధవారం బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని పార్టీ అన్ని రకాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అదేవిధంగా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. గ్రామ మాజీ సర్పంచ్ ఎనగంటి విజయ నాగేశ్వరరావు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నారా రమేష్, బండారి సమ్మయ్య మరియు మండల్ యూత్ నాయకులు బండ రాజు కుమార్ తొగరి రాములు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అజ్మీర దేవేందర్ జ్ఞాపకార్థం కబడ్డీ టోర్నమెంట్

### మొదటి బహుమతిగా 5016 అందజేత

*మల్హార్ రావు, జనవరి 15, ప్రభాతవార్త*



మండలంలోని అడువాలపల్లి గ్రామస్తులు ఉమ్మడి పెద్ద తుండ్ల గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ అజ్మీరా చంద్రునాయక్ కుమారుడు అజ్మీరా దేవేందర్ జ్ఞాపకార్థం మండల స్థాయి కబడ్డీ టోర్లమెంట్ బుధవారం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో వివిధ టీమ్స్ ఆటలో పాల్గొనగా మొదటి బహుమతి గెలుచుకున్న అడువలపల్లి అమిగోస్ టీమ్ 5016 నగదు బహుమతి అందించడం జరిగింది అదేవిధంగా రెండోవ బహుమతి అడువాలపల్లి హనుమాన్ టీమ్ 2016 నగదు బహుమతి కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఇప్ప మొండయ్య, తాజా మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహాలరావు, జిల్లా యువ నాయకులు మందల రాహుల్ , కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బానోత్ కిషన్ నాయక్, అడువల మహేష్, ఆడువల శ్రీనివాస్, కిసాన్ సమ్మయ్య తదితరులుపాల్గొన్నారు.

## సబ్సిడీ వరి విత్తనాలు పంపిణి చేసిన ఏఈవో

*నల్లబెల్లి, జనవరి 15, ప్రభాతవార్త*

నల్లబెల్లి మండల రైతుల వేదికలో సబ్సిడీ వరి విత్తనాలు రైతులకు ఏఈవో శివకుమార్ పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నాణ్యమైన వరి విత్తనాలు 50 శాతం సబ్సిడీతో 1010 ఆర్ఎన్ఆర్, 15048 గల వరి విత్తనాలు కలవని తెలినారు. అవసరం ఉన్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.




## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో యువకుడికి సన్మానం

*మల్హార్ రావు, జనవరి 15, ప్రభాతవార్త*



మండలంలోని వల్లెంకుంట గ్రామానికి చెందిన దామెర సారయ్య వెంకటమ్మ గార్ల పుత్రుడు దామెర కరుణాకర్ నిరుపేద కుటుంబంలో పుట్టి పట్టుదలతో కష్టపడి చదివి గ్రూప్ 4 ఉద్యోగం సాధించడంతో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కరుణాకర్ మరియు అతని తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా అంబేద్కర్ యువజన సంఘం ఏర్పాటు చేసుకొని సంవత్సరం పూర్తి కావడంతో మొదటి వార్షికోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా యువజన సంఘం సభ్యులు మాట్లాడుతూ సంఘం గడచిన సంవత్సరంలో చేసిన కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు అదేవిధంగా రాబోయే కాలంలో మరిన్ని మంచి సేవ కార్యక్రమాలు చేపట్టాలని తీర్మానించారు. సన్మాన గ్రహీత దామర కరుణాకర్ మాట్లాడుతూ ప్రస్తుత యువత చెడు అలవాట్లుకు బానిసలు కాకుండా కష్టపడి క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రులకు పుట్టిన గ్రామానికి పేరు తేవాలని సూచించారు.

## జల్లిలో కాంగ్రెస్ ఫ్లెక్సీ దగ్ధం

*చెన్నారావుపేట, జనవరి 15, ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీని కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేసిన సంఘటన మండలంలోని జల్లి గ్రామంలో మంగళవారం రాత్రి నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామ శివారులో స్థానిక కాంగ్రెస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో ఇటీవలే ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. కాగా కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి సమయంలో నిప్పంటించారన్నారు. ఈ ఘటనలో ఫ్లెక్సీ పాక్షికంగా దగ్ధమైందన్నారు. విషయం తెలుసుకున్న స్థానికులు నాయకులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ ఘటన స్థలానికి చేరుకున్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ పేర్కొన్నారు.

## జాగృతి హైస్కూల్‌లో పూర్వవిద్యార్థుల సమ్మేళనం



*దుగ్గొండి, జనవరి 15, ప్రభాతవార్త*

ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్లక్రింద కలుసుకున్న వేళ... మండల కేంద్రం జాగృతి హైస్కూల్‌లో బుధవారం 2010-11 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన 50మంది విద్యార్థులు పూర్వవిద్యార్థుల సమ్మేళనం చేశారు. ముందుగా చదువులు చెప్పిన ప్రధానోపాధ్యాయుడు గుండెకారి రవికుమార్ కరస్పాండెంట్ గుండెకారి రంగారావు, ఉపాధ్యాయులు విజేందర్, కుమారస్వామి, నాగరాజు, కృష్ణమూర్తి, శ్రీనివాస్, యాదగిరి ప్రభాకర్, బాలాజీ, కృష్ణారెడ్డి, యాదగిరి నవీన్, నల్ల రవి ఉపాధ్యాయులను శాలువాలతో మెమోంటోలతో ఘనంగా సన్మానం చేశారు. 15 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకొని ఆలింగనం చేసుకున్నారు. చదువులు నేర్చుకున్న తరగతి గదులను తిరిగి గతంలో జరిగిన వాటిని ఒక్కసారి నెమరు వేసుకున్నారు. 50మంది విద్యార్థులు ఒక్కొక్కరు వివిధ స్థాయిల్లో స్థిరపడ్డారు. ఈ కార్యక్రమంలో వినయ్, విజయ్, అజయ్, సందీప్, భాస్కర్, సురేష్, కావేరి, మౌనిక, అనూష, మానస, శ్వేత, శిరీష, సాత్విక్, సతీష్, నరేష్, సంతోష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా అర్హులను ఎంపిక చేయాలి

*దుగ్గొండి, జనవరి 15, ప్రభాతవార్త*



దుగ్గొండి మండల పరిషత్ కార్యాలయంలో బుదవారం రైతు భరోసా, ఇందిరమ్మ, ఆత్మీయభరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లపై గ్రామస్థాయి బృందాలకు క్లస్టర్ అధికారులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో గ్రామ స్థాయి, క్లస్టర్ స్థాయి అధికారులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి సంగీతలక్ష్మి మాట్లాడుతూ జనవరి 16 నుండి 20వ తేది వరకు గ్రామస్థయిలో పరిశీలన జరిపి 20వ తేది వరకు అర్హులైన వారిని వివిధ ప్రభుత్వ పథకాల క్రింద అర్హులను ఎంపిక చేయాలన్నారు. మండలంలోని వివిధ సర్వే బృందాలు పరిశీలించి అర్హుల జాబితాను రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో డా.లెక్కల అరుందతి, ఎంఆర్వో రవిచంద్రారెడ్డి, ఏవో శశిధర్, డీటీ ఉమారాణి, ఎంపివో శ్రీధర్‌గౌడ్, డా.బాలాజీ, సోమశేఖర్, పంచాయతీ కార్యదర్శులు వైనాల రాజు, రాజేంద్రప్రసాద్, సతీష్, పులి రఘుపతి, దిలీప్‌కుమార్, వైనాల యాదగిరి, ఎస్‌కే.యాస్మిన్, సరిత, స్పందన, రజిని, స్రవంతి, సీఏలు భద్రునాయక్, రాజు, మౌనిక, రాజ్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల పోస్టర్ ఆవిష్కరణ

*దుగ్గొండి, జనవరి 15, ప్రభాతవార్త*



తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరం ఆధ్వర్యంలో విడుదలైన 2025 నూతన క్యాలెండర్‌ను దుగ్గొండి ఎంపిడివో డా.లెక్కల అరుందతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు గ్రామీణ ప్రాంతాల్లో జాబ్ చార్ట్‌కు అనుగుణంగా పనిచేయడానికి ఈ క్యాలెండర్ దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో మోడెం శ్రీధర్‌గౌడ్, పంచాయతీకార్యదర్శుల అసోసియేట్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, మండల శాఖ అధ్యక్షుడు కొండాయిల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు సంతోష్, పులి రఘుపతి, శివకుమార్, ప్రవీణ్‌కుమార్, సతీష్‌కుమార్, ఆనందకుమార్, వైనాల యాదగిరి, శశిధర్, దేవేందర్, వైనాల రాజు, దిలీప్, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సంబురంగా సంక్రాంతి వేడుకలు

*నర్సంపేట, జనవరి 15, ప్రభాతవార్త*



తెలుగు ప్రజల ఆచార సాంప్రదాయాలకు ప్రతిభింబంగా నిలిచే సంక్రాంతి పండుగ వేడుకలను నర్సంపేట డివిజన్‌లో ప్రజలు ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. మూడు రోజులుగా జరిగే ఈ పండుగను తెలుగింటి ఆడపడుచులు తమ కుటుంబ సభ్యులతో ఆహ్లాదకర మైన వాతావరణంలో కార్యక్రమాలు నిర్వహించారు. మొదటి రోజు బోగి పండుగ సందర్భం గా బోగిమంటలు వేశారు. రెండో రోజు సంక్రాంతిని పురస్కరించుకొని ఇండ్ల ముందు రంగు రంగుల ముగ్గులను వేసి తెలుగు ఆచార సాంప్రదాయాలను ప్రతిభింబించే విధంగా రకరకాల ముగ్గులను వేశారు. రకరకాల పిండివంటలు చేశారు. అదేవిధంగా మూడో రోజు కనుమ పండుగను సైతం ఎంతో ఘనంగా నిర్వహించుకున్నారు. దూర ప్రాంతాల్లో ఉన్న వారు ఈ పండుగకు ఇళ్లలోకి చేరుకొని ఎంతో ఆహ్లాదంగా పండుగను జరుపుకున్నారు.

# ఏడాది పాలనలో ఎమ్మెల్యే మార్క్ ఏదీ ?

### పరకాల సుందరీకరణ ఏనాటికో! పరిశీలించడం వరకే

*( పరకాల ప్రభాతవార్త )*

పరకాల నియోజకవర్గాన్ని నర్సంపేట కన్నా మెరుగైనా మార్క్ కనిపించేలా అభివృద్ధి చేస్తానని ఏడాది క్రితం అన్నమాట. పరిశీలన పేర సందర్శించిన ప్రాంతాలలో చేయాల్సిన పనులను సత్వరం చేపట్టాలని అధికారులను ఆదేశించినా అధికారులు బేఖాతర్ చేశారని పరకాల ప్రాంత వాసులు ఆరోపిస్తున్నారు. లోతట్టు ప్రాంతాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, మమతా నగర్ ప్రాంతంలో ఖాళీ ప్రాంతాల్లో పెరిగిన తుంగను, పిచ్చి మొక్కలను తొలగించాలని ఆదేశించడం గమనార్హం. ఆ మాటకు ఇప్పటికి ఏడాది దాటింది. అక్కడ ఒక్క తుంగ, ఒక్క పిచ్చి మొక్క పీకింది లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఆ వీధిలో ఉన్న నివాసులు చుట్టూ తిరిగి రోడ్డుకు రావాల్సిన దుర్భర పరిస్థితిలో జీవనం గడుపుతున్నారు. పాములు, తేళ్ళు లాంటి విషకీటకాల నడుమ సంసారాలు కొనసాగిస్తున్నారు. దోమల గుంపు మధ్య రాత్రులు గడుపుతున్నారు. అయినా ఏడాది కాలంగా పురపాలక సంఘం కౌన్సిలర్ గానీ, కమిషనర్ గానీ తీసుకున్న చర్యలు శూన్యం. కనీసం నడువడానికి రహదారి వరకైనా తుంగను పిచ్చి మొక్కలను తొలగించి దారి సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు. అయితే మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ప్రస్తుత ఎమ్మెల్యే ప్రకటించి గెలిపించుకుంది. ఆయన హయాంలో నర్సంపేటలో చేసిన అభివృద్ధి గుర్తించిన పరకాల నియోజకవర్గ ప్రజలు ఏడాది క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పట్టం కట్టారు. అయినా ఈ ఏడాది కాలంలో అధికార పార్టీలో వర్గాలు ఏర్పడ్డాయి తప్ప వర్క్ లు మాత్రం జరగకపోవడం పట్ల ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా లోతట్టు ప్రాంతాలకు తొలి ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి పనులు చేపట్టి సమస్యలను పరిష్కరించాలని ఆయా ప్రాంత వాసులు డిమాండ్ చేస్తున్నారు.



# ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలి.

### ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా అనుసరించాలి.

### పరకాల ఆర్డీఓ డాక్టర్ కె నారాయణ.

*శాయంపేట, జనవరి 15, ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలవిధివిధానాలపై మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్థానిక ఎంపీడీవో ఫణిచంద్ర అధ్యక్షతన బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల ఆర్డిఓ డాక్టర్ కె నారాయణ,డిడబ్ల్యూఓ జయంతి హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో మండల స్థాయి అధికారులందరూ నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. గ్రామ సభలను పక్కాగా నిర్వహించాలని, ఈ నెల 16( నేటి )నుంచి 20 వరకు చేపట్టే క్షేత్రస్థాయి సర్వే లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా పూర్తిచేయాలని వెల్లడించారు. అలాగే నేటి నుంచి 20 వరకు లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారీలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామ సభలు పక్కాగా జరిగే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, 21 నుంచి 25 వరకు డేటా ఎంట్రీ లో తప్పులు దొర్లకుండా చూడాలని, ప్లెక్సీ లు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులో ప్రచురించాలని, గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులపై రిజిస్టర్లను,ఏర్పాటు చేసి, అర్జీలను స్వీకరించాలని, ఈ సర్వే, గ్రామ సభల పట్ల ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని, విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. 1. వ్యవసాయ యోగ్యమైన భూములకు పంట పెట్టుబడి సాయం కింద ఎకరాకు రూ. 6000 చొప్పున రెండు విడతలుగా రూ. 12,000 భూ భారతి (ధరణి) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా చెల్లిస్తుందని తెలిపారు. 2. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమి లేని వ్యవసాయ కూలి కుటుంబానికి రూ. 6000 చొప్పున రెండు విడతలుగా రూ. 12,000 నగదు సాయం అందించనున్న నేపథ్యంలో 202324 ఏళ్లకు గాను కనీసం 20 రోజులు ఉపాధి హామీ పని దినాలు పూర్తిచేసుకున్న భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. 3. కొత్త ఆహార భద్రత కార్డులు పథకంలో భాగంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. క రేషన్ కార్డు ఒక వ్యక్తికి ఒకే చోట ఉండాలన్నారు. గ్రామీణంలో వార్షిక ఆదాయం రూ. 1.50 ఉండాలన్నారు. 4. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద జీఓ నంబర్ 7 ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న గృహాలు, ఇళ్ల లేనివారు, పూరిగుడిసెలు ఉన్నవారు, అద్దె ఇళ్లలో నివాసం ఉన్నవారు, నిర్మాణానికి స్థలం ఉన్నవారు అర్హులను తెలిపారు. ఇందులో భాగంగా మట్టి గోడలు, పైకప్పు లేని గృహాలు, వితంతువులకు, భూమిలేని వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య కార్మికులు, దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇందుకోసం ఈ నెల 18 లోగా లాగిన్ లలో ఎటువంటి లోపాలు దొర్లకుండా సూపర్ చెక్ ను పూర్తిచేయాలని ఆదేశించారు. అదే విధంగా గ్రామ సభల నిర్వహణకు యాక్షన్ ప్లాన్ ను తయారు చేయాలని, గ్రామ సభలకు ఆర్ఐ, ఏఈఓ, పంచాయతీ కార్యదర్శి బృందంగా ఏర్పడాలని, వార్డు సభలకు వార్డు అధికారి, డిప్యూటీ తహసీల్దార్, ఏఈ బృందంగా ఉండాలని, 4 (లేదా) 5 గ్రామాలకు కలిపి క్లస్టర్ వారీగా ఎంపిడిఓ, తహసీల్దార్, సమన్వయ బృందంగా ఉండాలని సూచించారు. ఈ మొత్తం సంక్షేమ పథకాల ప్రక్రియలు మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ ప్రక్రియకు సరిపడా కంప్యూటర్ లను ఏర్పాటు చేయాలని, డేటా ఎంట్రీ ఆపరేటర్ లను అందుబాటులోకి తీసుకోవాలని, ప్రతి క్లస్టర్ వారీగా ఒక సిస్టమ్ ఉండాలన్నారు. అలాగే ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రతాలను, గ్రామ సభల తీర్మాన ప్రతులను సురక్షితంగా, ఎంతో జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కాల్వల సత్యనారాయణ, ఎంపీడీవో ఫణిచంద్ర,ఏపిఓ అనిత,ఏఓ గంగా జమున, డిటి ప్రభావతి, డాక్టర్లు సాయి కృష్ణ, సునీల్ ఆర్ఐ రమేష్, టిఏ లు, పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.



# అన్నారం షరీఫ్ దర్గా ఉర్సు ఉత్సవాలకు గిలాఫ్ సమర్పించిన చల్లా

*పరకాల జనవరి 15 (ప్రభాత వార్త )*

ఈ నెల 16 ,17 తేదీలలో అన్నారం షరీఫ్ ఉర్సు ఉత్సవాలకు పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి యాఖుబ్ షరీఫ్ దర్గా కు సమర్పించుటకు గిలాఫ్ చాదర్ జిల్లా మైనారిటీ నాయకుల ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. అన్నారం షరీఫ్ దర్గా మత సామరస్యానికి ప్రతీక ఆని దేవుడి ఆశీస్సులతో అందరు సోదరబావంతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షుడు నయీమొద్దీన్, దామెర మాజీ వైస్ ఎంపిపి జాకిర్ అలి, జిల్లా మైనారిటీ నాయకులు జలాలొద్దిన్,ఇస్మాయిల్ ,సంగెం మాజీ కో అప్షన్ మన్సూర్ అలి ,స్షకీల్,సలీమ్, ఆరీఫ్, అజ్మత్,ఆబిద్, ఇక్బాల్,మహమ్మద్ ఖైరత్ ,అఫ్రోజ్ ,అమీనా బీ ,కరీమా బీ,ఆత్మకూరు దామెర అధ్యక్షులు సంజీవరెడ్డి,గండు రాము,పెద్దాపురం సొసైటీ చైర్మన్ బొల్లు రాజు, కొగిలివాయి ఎంపిటిసి కిరణ్,మాజీ సర్పంచ్ రఘుపతి రెడ్డి పాల్గొన్నారు






# కొత్తకొండ జాతర ప్రత్యేక బస్సు సర్వీసులు

### ప్రత్యేక శిబిరం ఏర్పాట్లు

### వరంగల్ I డిపో మేనేజర్ శ్రీ వంగల మోహన్ రావు

కొత్తకొండ వీరభద్ర స్వామి జాతర సందర్భంగా హనుమకొండ బస్ స్టేషన్ నుండి ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహిస్తున్నట్లు వరంగల్ వన్ డిపో మేనేజర్ వంగల మోహన్రావు ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తకొండ జాతర కోసం ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. రోజుకు 50 నుండి 60 ప్రత్యేక బస్సులు ట్రిప్పులు నిర్వహిస్తున్నాము అన్నారు.




తాత్కాలిక బస్ స్టేషన్

కొత్తకొండ జాతర ప్రాంగణంలో తాత్కాలిక బస్ స్టేషన్ ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ తెలిపారు రికార్డు స్థాయిలో 13వ తేదీన హనుమకొండ నుండి కొత్త కొండకు 1,950 మంది ప్రయాణికులు ప్రయాణించినట్లు తెలిపారు అలాగే కొత్తకొండ నుండి హనుమకొండకు 2,100 మంది ప్రయాణికులు ప్రయాణించినట్లు తెలిపారు.



భవిష్యత్ ఏర్పా ట్లు

మంగళవారం, బుధవారం, గురువారం రోజుల్లో ట్రాఫిక్ ఆధారంగా అదనపు బస్సులు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. గత సంవత్సరం: 2,730 మంది ప్రయాణికులు ప్రత్యేక బస్సులను వినియోగించుకున్నారు. ఈ సంవత్సరం: అదనపు ట్రిప్పులతో 4,000 మంది ప్రయాణికుల వరకు సేవలు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని డిపో మేనేజర్ వంగల మోహన్ రావు తెలిపారు. భక్తులు ఈ ప్రత్యేక సౌకర్యాన్ని వినియోగించుకుని సురక్షితంగా ప్రయాణించగలరని కోరారు.

# మటన్, చికెన్ ధరలకు రెక్కలు

### కిటకిటలాడిన మాంసం విక్రయ కేంద్రాలు

*పరకాల జనవరి 15 (ప్రభాత వార్త )*

సంక్రాంతి పండుగ నేపద్యంలో మాంసం ధరలకు రెక్కలు వచ్చాయి. చిన్నా, పెద్ద తేడా లేకుండా, పేద ధనిక అనే తారతమ్యం లేకుండా చాలా మంది ఇళ్ళల్లో బుదవారం మాంసం వంటలు వండుకొని తింటారు. ఈ నేపద్యంలో ఇదే అదనుగా భావించిన వ్యాపారులు ఒక్కసారిగా మాంసం ధరలను అమాంతంగా పెంచేశారు. మటన్ కేజీ 800 నుంచి 900 కి, చికెన్ 200 నుంచి 220కి పెరిగిపోయాయి. చేపలు 150 నుంచి 200 కి, నాటు కోడి మాంసంకి మరింత గిరాకీ పెరిగిపోయింది. కేజీ మాంసం 800 నుంచి 1000 కి చేరిపోయింది. దీంతో కొనుగోలు దారుల బెంబేలెత్తి పోతున్నారు. ధరలు పెరిగిన తప్పదు కాబట్టి ఇదే అదునుగా వ్యాపారులు జేబులు నింపుకుంటున్నారు. ధరలు పెరిగినప్పటికీ పండగ కావడంతో ఉదయం 5 గంటల నుంచి చికెన్, మటన్, చేపలు మార్కెట్లు జనంతో నిండిపోయాయి.

## బీ ఆర్ ఎస్ సోషల్ మీడియా సురేష్ అనే వ్యక్తిపై కేసు నమోదు

మంగపేట జనవరి15, ప్రభాత వార్త



మంత్రి సీతక్క గారిపై దుష్ప్రచారం చేస్తున్నందుకు కేసు పెట్టాలని ఎస్ ఐ ని బుధవారం కోరడం జరిగింది ఆదివాసీలపై అసభ్యకరంగా మాట్లాడినందుకు ఎస్ సీ, ఎస్టీ కేసు, పరువునష్టం దావా కేసులు నమోదు చేయాలి బుధవారం ట్విట్టర్ లో నాయత సురేష్ అనే వ్యక్తి మంత్రి దనసరి. అనసూయ(సీతక్క) పై అసభ్యకరంగా మాట్లాడుతూ,ఆదివాసీల ఆచారాలను కించపరుస్తూ పోస్టులు పెట్టగా జిల్లా అధ్యక్షులు పైడాకుల.అశోక్ ఆదేశాలమేరకు అతనిపై ఈరోజు మంగపేట పోలీస్ స్టేషన్ లో ఎస్ సి, ఎస్ టీ అట్రాసిటీ కేసు పరువు నష్టందావా కేసులు నమోదు గురించి చర్చించి,పిటీషన్ ఇవ్వడం జరిగిందని జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రి నాగేంద్రబాబు తెలిపారు. ఈకార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ గౌరవ అధ్యక్షులు జగం భాను, ఉపాధ్యక్షులు కుర్సం రమేష్, ప్రధాన కార్యదర్శి బడిశా ఆదినారాయణ, యువజన కాంగ్రెస్ నాయకులు.. మద్దెల ప్రవీణ్, కబ్బాక లక్ష్మన్, మెడిద సతీష్, భూర్గుల సతీష్, నూతనకంటి రాజు, పాయం సతీష్, కాస్పా ముకుందాం తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవి పేటలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు

భారీ ఎత్తున పాల్గొన్న మహిళలు



**ములుగు, జనవరి 15, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలోని లక్ష్మీదేవి పేటలో వాకర్ అసోసియేషన్ నేతలు బైరి సంతోష్, కడివెండి తిరుపతి, పత్రి దశరథం, కొండా తిరుపతి, కందుకూరి రమేష్, తండా శ్రీను, అనుమాండ్ల రమణా రెడ్డి, దేనవేని శంకర్ ల నేతృత్వంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని రంగ వల్లులను వేశారు. తెలంగాణ సాంప్రదాయానికి అద్దం పట్టేలా రంగవల్లులను వేసిన మహిళలకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన గ్రామ మాజీ సర్పంచ్ గట్టు కుమారస్వామి, మాజీ ఉపసర్పంచ్ అల్లం కుమారస్వామి, గ్రామ పెద్దలు అంతటి రాము, కారు పోతుల యాదగిరి గౌడ్ లు బహుమతులను అందజేశారు. రంగవల్లుల పోటీల్లో ఇంచర్ల అఖిల, కందికొండ లక్ష్మీ ప్రణీత, మద్దెల దన్విత, పబ్బ రమ ప్రథమ, ద్వితీయ, తృతీయ, స్పెషల్ బహుమతులను పొందిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్లూరు గుట్టపై ప్రమాదం

అదుపుతప్పి లోయలో పడ్డ కారు.

ఇద్దరికీ స్వల్ప గాయాలు.



**మంగపేట జనవరి15, ప్రభాత వార్త.** మంగపేట మండలం లోని శ్రీ హేమాచల లక్ష్మీనృసింహస్వామి దర్శణానికి వెళ్తున్న భక్తుల కారు ఘాట్ రోడ్డులో గుట్ట పైకి వెల్తుండగా లోయలో పడింది. ఈ ఘటన బుధవారం చోటు చేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరుకు చెందిన సింగరేణి ఉద్యోగి దోసపాటి కిషోర్ దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం శ్రీ హేమాచల లక్ష్మీనృసింహుని దర్శనానికి వెళుతున్న క్రమంలో ఘాట్ రోడ్డులో పైకి ఎక్కుతున్న క్రమంలో కారు ఒక్కసారిగా అదుపుతప్పి వెనక్కి వెళ్లి లోయలో పడింది. ఈ ఘటనలో కిషోర్ దంపతులకు స్వల్ప గాయాలు కాగా తోటి ప్రయాణికులు వారిని రక్షించారు. పక్కనే పెద్ద లోయలోకి పోకుండా చెట్టును తట్టుకుని ఆగిపోవడంతో వారు ప్రాణాపాయం నుండి బయటపడినట్లు తెలిపారు.

## వెంకటాపూర్ లో కన్నుల పండుగగా ముగ్గుల పోటీలు

ముగ్గులు వేయటం అనేది స్త్రీలకు ఒక శారీరక వ్యాయామం వంటిది

ముగ్గులు ఒక గొప్ప క కళను ప్రోత్సహించటం ఒక కళనే



**ములుగు, జనవరి 15, ప్రభాతవార్త :** తెలంగాణా రాష్ట్ర పంచయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రివర్యులు శ్రీమతి దనసరి. అనసూయ (సీతక్క) గారి ఆదేశాలమేరకు వెంకటాపూర్ (రామప్ప) మండల కేంద్రంలో గల ప్రభుత్వ పాఠశాల (పెద్దబడి) ఆవరణలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి. కోటి.. గారి ఆధ్వర్యంలో అంగరంగవైభవంగా ఏర్పాటు చేసిన ముగ్గులపోటీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అధ్యక్షులుపైడాకుల.అశోక్ గారు, తెలంగాణా రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి.దనసరి.సూర్య గారు. ఈ కార్యక్రమానికి హాజరై ముగ్గులపోటీలు సందర్శించి,విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన వైనం.కాగా,మొదటి బహుమతి5000 రూ,రెండవ బహుమతి3000 రూ,మూడవ బహుమతి 2000 రూపాయలు మరియు పాల్గొన్న ప్రతి ఒక్క వనితలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుబైరెడ్డి.భగవాన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శిమిల్కూరి.ఐలయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుఇస్సార్ ఖాన్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మారం. సుమన్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షులు కట్టేకోళ్ల.వెంకటేష్ యాదవ్,మాజీ ఎంపీటీసీజంగిలీ.రవి,సీనియర్ నాయకులు అల్లాడి. రాజేశ్వరరావు, బూస. సాంబయ్య,. జాకీర్, కూరేళ్ళ. రామాచారి, మామిడిశెట్టి. స్వామి, చీకుర్తి. రమేష్, జరుపుల. రాజు, మునిగాల. శ్రీను, ఖాజా, షకీల్, గుర్రం రమేష్, మేకల. రాజేష్, బూస.గణేష్, శ్రీధర్,ప్రవీణ్, చింటు,సాయి,వికాస్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మూలమలుపులు,,,, మృత్యువుకు హరాలు!!

వేగంగా వస్తె బోల్తాపడటమే స్పీడు బ్రేకర్లు లేకనె ప్రమాదాలు

ప్రయాణికులు గమనించి వెల్లాలి

కాటాపురం క్రాస్ రోడ్డు హైవే రస్తా



**తాడ్వాయి ప్రభాతవార్త (15 జనవరి)** మండలంలోని కాటాపురం క్రాస్ రోడ్డు హైవేరస్తాగ మారింది. వాహనాలరద్దీ పెరిగింది ఖమ్మం, పాల్వంచ, కొత్తగూడెం, భద్రాచలం, బయ్యారం, మణుగూరు ఈఏరియాల నుంచి రోజు వేలాది వాహనాలు కాటాపురం మీదుగ వరంగల్ మార్కెట్, ఆసుపత్రులకు, హైద్రాబాద్ వెల్లుతున్నారు. రైతులు, వ్యాపారస్తులు పత్తి, మిర్చి, దాన్యం లోడు వాహనాలతో ఇటువైపు నుంచే వెల్లుతున్నాయి. భద్రాచలంకు చెందినపత్తి లోడు డి,సి,ఎం వరంగల్ మార్కేట్ కువెల్లెందుకు వస్తూ కాటాపురం క్రాస్ వద్దకురాగానే బోల్తాపడ్డింది. ఎదురుగా ఉన్నటువంటి పాన్ డబ్బాను తగిలింది నుజ్జునజ్జుయింది. డ్రైవర్, క్లీనర్ సురక్షితంగా బయట పడ్డారు. ఇదేకాకుండా ప్రతీరోజు ఈమూల మలుపు వద్దఎన్నో వాహనాలు బోల్తా పడుతున్నాయి.. ప్రమాదాలు జరుగు తున్నాయి ..ఈక్రాస్ రోడ్డులో ఎద్దైనఒక ప్రదేశంలొ స్పీడుబ్రేకర్ ఏర్పాటుచేస్తే ఈప్రమాదాలకు అడ్డుకట్ట వేసినట్లు అవుతుంది.ములుగుజిల్లాకు చివరి సరిహద్దుగా బీరెల్లిరంగాపురం ఉంది. కాని భద్రాద్రికొత్తగూడెం జిల్లానుంచి ఏడుపట్టణాలు 77 గ్రామాల నుంచి ప్రయాణికులు ఈరోడ్డునుంచే వాహనాలలో వెల్లుతున్నారు. రాత్రి, పగలు అనేదిలేకుండా వాహనాలు పోతున్నాయి. ఎక్కువగా పత్తి, మిర్చీ దాన్యం లారీలు, చిన్నవాహనాలు పోతున్నాయి.అతివెగాంతొ పోవడం మూలంగా మూలమలుపుల వద్దబోల్తా పడుతున్నాయి. ఎదురుగా ఏమైన వాహనాలు వస్తే డీకొనడం యాక్సిడెంట్లు చోటుచేసు కుంటున్నాయని, ప్రయణికులు ఆరోపిస్తున్నారు. ప్రదానరోడ్డు మీదస్పీడుగా వెల్లినట్లు కాటాపురం వైపున వెల్తున్నాయి.ఈమూలమలుపు వద్దప్రమాదాలు జరుగుతున్నాయి. నిన్నబోల్లాపడిన డి సి ఎం ఎదురుగా ఉన్నపాన్ షాపుకు తగిలింది కొద్దిపాటుగా దెబ్బతిన్నదని అంటున్నారు.




## ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అనూష అఖిల్ కు అభినందనల వెల్లువ

ములుగు, జనవరి 15, ప్రభాతవార్త :



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామంలో ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన చెవుల అనూషను గట్టు అఖిలను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. చెవుల అనూష డిప్యూటీ తాసిల్దారుగా ఉద్యోగం సాధించగా గట్టు అఖిల్ ములుగు డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో గ్రామస్తులు వీరు ఇరువురిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గట్టు కుమారస్వామి నాయకులు బండ్ల రాజయ్య మాజీ ఉపసర్పంచ్ అల్లం కుమార్, వాకర్స్ అసోసియేషన్ నాయకులు బైరి సంతోష్, కడివండి తిరుపతి, గోల్డ్ షాప్ యజమాని రమేష్ పత్రి దశరథం, పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పెండ్యాలసతేంద్రం, సీనియర్ జర్నలిస్ట్ పెండ్యాల ఇందిరాదేవి, అంతటి రాము, పొలం శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## వాస్తవిక కథనాలతో ప్రజలకు మరింత చేరువ

....నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పగిల్ల నగేష్



**మునుగోడు,జనవరి15,ప్రభాతవార్త:** మారుతున్న కాలానికి అనుగుణంగా సోషల్ మీడియా పరుగులు పెడుతున్న తరుణంలో పత్రికా రంగంలో మంచి కథనాలు రాస్తూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో వాస్తవాలను బయటపెడుతూ ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంతోపాటు ఇన్వెస్టిగేషన్ కథనాలతో అధికారుల దృష్టిని ఆకట్టుకుంటున్న " వార్త జాతీయ పత్రిక సుస్థిర స్థానం ఏర్పరుచుంకందని యువజన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పగిళ్ల నగేష్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలో వార్త దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు.వార్త పత్రిక పాఠకులకు, యాజమాన్యానికి ,విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.నిరంతరం ప్రజా సమస్యలను బహిర్గతం చేస్తూ అటు అధికారులకు ఇటు ప్రజలకు మద్య వారధిగా ఉన్న ఏకైక పత్రిక వార్త పత్రికేనని ,ప్రజలు ఎదుర్కొంటున్న ,అక్కడ ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులను గురించి కథనాలను ప్రచురించడంలో వార్త పత్రిక ముందంజలో ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పగిళ్ల ముత్యాలు,చొల్లేటి ఉపేంద్రచారి, ఒగ్గు రమేష్,పగిళ్ల భిక్షం,జీడిమడ్ల శివరాజ్,పగిళ్ల శేఖర్,పగిళ్ల శ్రీకాంత్,అనంత రఘు,తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి రైతుల జీవితాల్లో సరికొత్త కాంతిని నింపాలి

జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి.



**మంగపేట జనవరి 15, ప్రభాత వార్త,** మంగపేట మండలంలో ఘనంగా సంక్రాంతి పండుగ ను నిర్వహించుకున్నారు. వివేక ఎఫ్ పి ఓ వికాస్ అగ్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. సంక్రాంతి పండుగ రైతుల జీవితాల్లో సరికొత్త కాంతిని నింపాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు మంగళవారం మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా వివేక ఎఫ్ పి ఓ రైతు ఉత్పత్తి దారుల సంఘం మరియు వికాస్ అగ్రి పౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ పల్లె తల్లి వంటిదని ఏ దేశమేగినా పల్లె మూలాలు మరవద్దని అన్నారు. సంక్రాంతి పండుగ అంటే రైతుల పండుగ అని సంక్రాంతి పర్వదినం రైతుల జీవితాల్లో కాంతిని నింపే విధంగా ప్రభుత్వాలు తోడ్పాటు అందించాలని ఆయన అన్నారు గంగిరెద్దు రూపంలో ఉన్న నందీశ్వరునికి సాంబశివరెడ్డి దంపతులు సాంప్రదాయ బద్ధంగా హారతి ఇచ్చి ఆహారం తినిపించి నూతన వస్త్రాలు సమర్పించారు అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన మహిళలకు బహుమతులు అందజేశారు ఈ వేడుకల్లో మహిళలు వేసిన రంగవల్లులు పిండివంటలు గంగిరెద్దు విన్యాసాలు పిల్లల పతంగుల ఆటలు అలరించాయి ఈ కార్యక్రమంలో వివేక ఎఫ్ పీ ఓ కార్యాలయ సిబ్బంది బన్నూరి దరనిధర్ రెడ్డి జడ్డి పూర్ణ ప్రసాద్ వికాస్ అగ్రి ఫౌండేషన్ డైరెక్టర్ లు చెట్టుపల్లి తిరుపతి రావు నేలపట్ల శేషారెడ్డి ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనృసింహ స్వామి వరపూజ మహోత్సవం

హాజరైన భక్తులు



**మంగపేట జనవరి15, ప్రభాత వార్త** సంక్రాంతి పర్వదినం సందర్భంగా మంగళవారం రాత్రి 8 గంటలకు శ్రీ హేమాచల లక్ష్మీనృసింహస్వామి పూలు పండ్లు (మహావరపూజ) మహోత్సవం చెంచులక్ష్మీ ఆదిలక్ష్మీలతో మల్లూరు గ్రామంలోని రామాలయ ప్రాంగణంలోని విశ్రాంతి మండపం వద్ద అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ హేమాచల లక్ష్మీనృసింహాస్వామి ఆలయం ఈవో శ్రవణం సత్యనారాయణ దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో సర్వాంగ సుందరంగా అలంకరించిన మండపంలో పూలుపండ్ల కార్యక్రమాలను భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయ ఉపప్రధాన అర్చక బృందం అమరావది మురళీ కృష్ణమాచార్యులు, రామ నర్సింహా చార్యులు, కారంపూడి శ్రీనివాస విరించి చార్యులు, ప్రధాన అర్చకులు కైంకర్యం రాఘవాచార్యులు, ముక్కామల రాజశేఖరశర్మల ఆధ్వర్యంలో నిర్వహించారు. మకర సంక్రమణ ఉత్తరాయణ కాలం మంగళవారం రాత్రి 7 గంటల నుండి 8.30 గంటల సమయంలో శ్రీ హేమాచల లక్ష్మీనృసింహునికి ఆదిలక్ష్మీ, చెంచులక్ష్మీ అమ్మవార్లకు మల్లూరు గ్రామ పెద్దల సమక్షంలో మహా వరపూజా కార్యక్రమం నిర్వహించారు. రాత్రి 7.30 గంటలకు శ్రీ శంభులింగేశ్వర స్వామిని ఆలయ అర్చకులు అనిపిద్ది నాగేశ్వరశర్మ ఆధ్వర్యంలో ఊరేగింపుగా విశ్రాంతి మండపానికి చేరుకున్న అనంతరం శ్రీ హేమాచల కొండల పై కొలువై ఉన్న అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ లక్ష్మీనృసింహాస్వామిని సుందరంగా అలం కరించిన పల్లకీలో గుట్ట నుండి బోయీలు మల్లూరు గ్రామానికి ఊరేగింపుగా తీసుకొచ్చి మహా వరపూజా మండపంలో ఉంచారు. ప్రతియేటా సంక్రాంతి పర్వదినం రోజున మల్లూరు గ్రామంలో అంగరంగ వైభవంగా ఈ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఈవో సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా మల్లూరు గ్రామంలో మినీ జాతర నిర్వహించడంతో మండలంలోని 25 పంచాయతీల నుండే కాక చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చి కార్యక్రమాన్నీ తిలకించారు.

# ప్రభుత్వ పథకాలపై సమావేశం.

*మంగపేట జనవరి15, ప్రభాత వార్త*



మంగపేట మండల కేంద్రంలో మండల ప్రత్యేక అధికారి తుల రవి అధ్యక్షతన బుధవారం మంగపేట, మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా రైతూ భరోసా, ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లు వంటి నాలుగు పథకాలు మంగపేట మండలం నందు అమలుచేయుటలో భాగంగా సన్నాహక సమన్వయ కమిటీ సమావేశము నిర్వహించడం జరిగినది. యిట్టి సమావేశమునకు మాజీ ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సేవ సంస్థ ప్రతినిధులు, ఇతర సంస్థల ప్రతినిధులు, మంగపేట మండల మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. భద్రు, తహశీల్దార్ మంగపేట రవీందర్, మండల వ్యవసాయఅధికారి చేరాలు మంగపేట మండల ప్రజా పరిషత్ పర్యవేక్షకులు ఆలేటి సుదర్శన్ ఏ పీ ఓ ఎం జీ ఆన్ ఆర్ ఈ జీ ఎస్, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, రెవెన్యూ అధికారులు, మంగపేట మండల పంచాయతి కార్యదర్శులు, ఈ జీ ఎస్ సిబ్బంది సన్నాహక సమన్వయ సమావేశము నందు పాల్గొనడం జరిగినది. యిట్టి సమావేశం నందు పైన తెలిపిన నాలుగు పథకాల అమలు చేయటలో భాగంగా సమన్వయ కమిటీలు ఏర్పాటు చేయడం మరియు క్షేత్ర స్థాయి పర్యటన మరియు గ్రామ సభల ఏర్పాటు వంటి అంశాలను మండల ప్రత్యేక అధికారి తుల రవి సమావేశం నందు చర్చించడం జరిగినదీ.

# పేద కుటుంబానికి ఆర్థిక సహాయం

..ఆయన మృతి తీరనిలోటు

..పేదలకు చర్చీపాస్టర్లు బియ్యంసాయం

..కాటాపురం చర్చీసంఘం బాగెనర్సింహులు ఆద్వర్యంలో

**తాడ్వాయి ప్రభాతవార్త(15 జనవరి)** పేదవాళ్లయిన రామాలయ గుడిలో పాత పూజారిగా పనిచేశాడు .కుటుంబ పోషకుడు మృతితో ఆకుటుంబానికి వీదిన పడినట్లయిందన్నారు. చర్చీపాస్టర్లు మృతుని కుటుంబాన్ని సందర్సించి ప్రగాడ సానుబూతిని తెలిపారు. బియ్యాన్ని సాయంగ అందజేశారు. మాసాయం ఎల్లప్పుడు ఉంటుందని ఆకుటుంబం చల్లగా ఉండాలని తెలిపపారు. పెదవాళ్లను ఆదుకోవడం కోసం ముందుకు వచ్చినామన్నారు. మృతుని కుటుంబ సబ్యులకు ప్రగాడ సానుబూతిని తెలిపారు. మృతుని కుటుంబ సబ్యులతో కలసి 2 నిమిషాలు మోనం పాటించారు. ఎన్నోసంంత్సరాలు రామాలయంలో పూజలు చేసిసేవలను అందించారని, తెలిపారు. ఈకార్యక్రమంలో పేదలకు సేవలుచేశాడని అతనిమేలు మరువకూడదని తెలిపారు మండలం పరిదిలో గ్రామాలలో పెదవాళ్లు ఎవరైన మృతిచెందితె మాచెర్చి పాస్టర్లు సాయం చేస్తామని తెవిపారు . ఈ కార్యక్రమంలో కాటాపురం సి,ఎస్,ఐ చర్చీపాస్టర్ యాలం సతీష్, సంఘం పెద్ద బాగెనర్సింహులు, సంఘం సెక్రేటరీ పాయం సమ్మయ్య, కల్తిసారయ్య, చిట్టిబాబు, కల్తి ప్రకాష్, సురేష్, పుల్లూరి వీరస్వామి,జవ్వాజి బొర్రక్క, ఆగబోయిన ఈశ్వరి తదితరులు



ఏటూరునాగారం వార్త

# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి

ప్రభాత వార్త : ఏటూరు నాగారం



మండలోని శివాపురం గ్రామంలో రెండు మండలాల మండల స్థాయి (ఏటూరు నాగారం వాజేడు) కబడ్డీ టోర్నమెంట్ ఆదివాసి యువసేన ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ టోర్నమెంట్ లో 20 జట్లు పాల్గొనగా జరిగిన టోర్నమెంట్లు ఫైనల్ గా రామన్నగూడెం శివాపురం జట్లు పాల్గొనగా హోరాహోరీగా జరిగిన మ్యాచ్లో రామన్నగూడెం జట్టు విజేతగా నిలిచింది ఈ టోర్నమెంటు బహుమతి ప్రధానోత్సవానికి ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది ఈ టోర్నమెంట్ను స్థానిక శివాపురం నాయకులు మాజీ సర్పంచ్ వంకా దేవేందర్ మెట్టికంటి సమ్మిరెడ్డి ఏనుగుల మహేష్ గారు ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్లో విజేతగా నిలిచిన రామన్నగూడెం టీం కి 10116లు మరియు ట్రోపిని ప్రథమ బహుమతిగా అందజేయడం జరిగింది అదేవిధంగా రెండో బహుమతి గెలుపొందిన శివాపురం జట్టుకి 5116 మరియు ట్రోపి స్థానిక సబ్బుల కంపెనీ మహిళలు అందజేయడం జరిగింది మరియు ఈ టోర్నమెంట్ కి తీళిళీ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీ నరసింహారావు గారు దానసరి వేణుగోపాల్( టీచర్) యొక్క టోర్నమెంట్కు ఎంతో సహకారం అందించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పూణెం నాగేశ్వరరావు అట్టం జనార్ధన్ గంగసాని ప్రకాష్ మోకాళ్ళ బాబురావు కనుకుల సదిరెడ్డి బుచ్చిమల్లు మాదర్ అశోక్ తుమ్మల వాసు సామ రవి దాసరి రాజు మోకాళ్ళ ప్రేమ్ కుమార్ కాళ్ల రామకృష్ణ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మకర సంక్రాంతి,,,మధురజ్ఞాపకాలు!!

భోగిమంటలతో తీపిగుర్తులు ఇంటింటా సంబరాలు

డూ డు బసవన్న గంగిరెద్దులోళ్లు

ఆలయాల్లో మహిళలు పిల్లలు పూజలు.

**తాడ్వాయిప్రభాతవార్త(15 జనవరి)** మకర సంక్రాంతి పండుగను పురష్క రించుకుని తాడ్వాయి మండలంలో అత్యంతవైభవంగ నిర్వ హించారు. మండలంలోని కాటాపురం రామాలయంలో పూజలు భక్తి శ్రద్ధలతో చేశారు. గ్రామంలోని వాడ,వాడల్లో కదిలి వచ్చారు. ఆడ,మగ పిల్లలు బోగి,మకరసంక్రాంతి పూజలతో మొక్కులు సమర్పించారు. ఇది లా ఉండగా గంగిరెద్దువాళ్లు గంగెద్దు(బసవన్న)తో గ్రామంలో ఇంటింటా తిరుగుతూ జోగుఅడిగారు. అయిదుగురు వ్యక్తులు గంగిరెద్దువాళ్లు గ్రామం లోని రామాలయంవీది అవతలగౌడకాలని నుంచి గంగిరెద్దుని ఆడిస్తు, ఇళ్లముంగిళ్ల ముందట ఆట,పాటలతో ఇంటిళ్లిపాదిని అలరించారు. మద్దూరిరాములు ఇంటినుంచి మొదలుకుని రామాలయ వీదంతా తిరిగిసంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు గంగిరెద్దుతో ఆట లాడిస్తు పాటలుపాడటం చూపరులను ఆకట్టుకున్నాయి. పెరుకవాడ బొడ్రాయి వీది పాత బస్టాండులో కలియదిరిగారు. అయ్యగారు, దిడ్డొల్ల వాడలో ఇంటింటా ఇంటిల్లిపాదిని దీవిస్తు అందరిమన్ననలు పొందారు. మండలంలొని కాటాపురంలొ గంగీరెద్దుతో యజమానులు తిరగడం కనీసం 30 ఏండ్లుకాస్తుందని గ్రాస్తులు అన్నారు. ప్రతీసంక్రాంతి పండుగ కు గంగిరెద్దులవాళ్లు రాకపోవడంతొ ఎదొకోల్పోయినట్లుందని పలువురు అన్నారు. గంగిరెద్దుల వాళ్లు మంచి చెడ్డలకు గంగెద్దుతొ వచ్చిగ్రామంలోని అన్నివర్గాల ప్రజలను ప్రజాప్రతినిథులను కలుకుని వెల్లెది.



# మటన్‌షాపు వ్యాపారులకు డబ్బుపై ఉన్న ప్రేమ మనషుల ఆరోగ్యంపై లేదా!

**-బయ్యారంలో యదేచ్ఛగా నిల్వ ఉంచిన మంసం విక్రయాలు**

**-పండుగ,ఆదివారాల్లో మటన్ షాపుల మాయాజాలం**

**-చూసిచూడనట్లు వ్యవహరిస్తున్న పశువైద్యులు**

**-నిల్వ ఉంచిన మాంసం తిన్న ప్రజలు రోగాల పాలు**

*బయ్యారం,జనవరి15,(ప్రభాతవార్త):*

పండగ రోజులు, ఆదివారాలు, ఫంక్షన్లు వచ్చాయంటే కొంతమంది ప్రజలు మాంసాన్ని లొట్టలేసుకొని తిని ఎంజాయ్ చేయాలని తెగ ఆరాటపడుతుంటారు. మీరు తాజా మాంసాన్ని కొనుగోలు చేసేందుకు మార్కెట్‌కు వెళ్తున్నారా కొనుగోలు చేసిన మాంసం తాజాగా ఉందోలేదో ఎప్పుడైనా పరీక్షించారా అది నిల్వ ఉంచిన మాంసం అని మీకు ఎప్పుడైనా సందేహం కలిగిందా ఇలాంటి ప్రశ్నలు అడుగడానికి కారణం బయ్యారం మండలంలో మటన్‌షాపుల వ్యాపారస్తులు విక్రయిస్తున్న పాడైన మాంసమే అందుకు కారణం. ఇటీవల కాలంలో మాంసం విక్రయదారులు మార్కెట్‌కు వెళ్లాలంటేనే పాడైన, నిల్వ ఉంచిన మాంసంతో బెంబెలెత్తుతున్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా వారం రోజుల పాటు నిల్వ ఉంచిన మాంసాన్ని సైతం తాజా మాంసంతో కలిపి విక్రయిస్తున్నారు. బయ్యారం మండలకేంద్రంలోని బస్టాండ్ సెంటర్ సమీపంలో మాటన్ షాపుల్లో విక్రయించే గొర్రెలకు జబ్బుచేసి మరణించిన గొర్రెలు, మేకలను తక్కువ రేటుకు కొనుగోలు చేసి వాటిని మటన్‌షాపుల యాజమానులు కొనుగోలు చేసి వాటిని మాంసంగా మార్చి ఇండ్లలో ఉండే పెద్దపెద్ద ఫ్రిడ్జ్‌లలో నిల్వ ఉంచి డిమాండ్ ఉన్న రోజున నిల్వ ఉంచిన మాంసాన్ని మాంసం ప్రియులకు విక్రయిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. వ్యాపారస్థులకు డబ్బుమీద ఉన్న ప్రేమ ప్రజల ఆరోగ్యాలపై లేదని వారు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. అమ్ముడుపోని మాంసాన్ని ఫ్రిడ్జ్‌లలో నిల్వ ఉంచి మరుసటి రోజు తాజామాంసంతో కలిపి అట్టి మాంసాన్ని విక్రయిస్తున్నారు. దీంతో అట్టి మాంసం తిన్న ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

-పశువైద్యుడు అనుమతి పొందిన జీవాల మాంసాన్ని విక్రయించాలి:

వెటర్నరి అధికారులు గొర్రెలు, మేకలను పరిక్షించాక వాటిని మాంసం విక్రయదారులు కొయ్యాలి. ఆ మాంసాన్ని తనిఖీ చేశాక మార్కెట్‌లో విక్రయించాలి. అయితే అధికారులు తనిఖీలు చేస్తున్నారా అంటే అలాంటి సర్టిఫై విషయ వైద్యులు ఎప్పుడో మరిచిపోయారనే చెప్పక తప్పదు. పశు వైద్యులు అసలు తనిఖీ చేయడం లేదని ఆరోపణలు ఉన్నాయి.

వివరణ:

బయ్యారం, గంధంపల్లి పశువైద్యాధికారులను వివరణ కోరగా మాకు తనిఖీ చేయాలని పై అధికారుల నుండి ఎటువంటి ఆర్డర్లు లేవని అందుకే మేము తనిఖీలు చేయడం లేదని వారు వివరణ ఇచ్చారు.



# మానసిక దివ్యాంగులతో సంక్రాంతి ఉత్సవాలు జరుపుకున్న ఎమ్మెల్యే దొంతి

**-మానసిక దివ్యాంగుల అభ్యున్నతికి పాటుపడుతా**

*నర్సంపేట, జనవరి 15, (ప్రభాతవార్త*

హన్మకొండ జిల్లా బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో సంక్రాంతి ఉత్సవాలు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, వారి కుమారుడు అవియుక్తరెడ్డి, కూతురు దొంతి అనన్యారెడ్డిలు మానసిక దివ్యాంగులతో కలిసి సంక్రాంతి వేడుకలు జరుపుకున్నారు. దివ్యాంగులు హరిదాసుల వద్యాలు, చిన్నారుల విన్యాసాలు, తిలకించి వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ మల్లికాంబ మనోవికాస్ కేంద్రానికి విద్యుత్ సౌకర్యం కల్పించడంతో పాటు దివ్యాంగులకు కావలసినటువంటి పరికరాలను అందిస్తామని, నిరంతరం వారికి కావాల్సిన బియ్యంతో పాటు నిత్యవసరాలు అందిస్తామని పిల్లల ఆరోగ్యం పట్ల వైద్యుల సౌకర్యాన్ని కూడా కనిపిస్తామని అన్నారు.



# ముగ్గుల పోటీల్లో ఒక బాలుడు వినుత ప్రదర్శన

**మూడు నమ్మకాలపై మహిళలకు అవగాహన**

*కొత్తగూడ జనవరి 15 (ప్రభాత వార్త*

సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని కొత్తగూడ గ్రామపంచాయితీ లోని గాంధీనగర్ లో యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు మంగళవారం నిర్వహించారు.ఈ ముగ్గుల పోటీలలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని రంగు రంగుల హరివిల్లులను అద్భుతంగా వేశారు.ఈ పోటీలలో ఓ బాలుడు ఆవుల బంటు పాల్గొని మంత్ర గాళ్లు వేసే సమూనాలో ముగ్గులు వేసి నిమ్మకాయలు కుంకుమ వసుపు తోపాటు బొమ్మలను ఆ వముగ్గులలో ఉంచాడు.దీంతో ఎలువ్వురు భయాందోళన గురైనప్పటికీ ఆ ముగ్గు ద్వారా బాలుడు మంత్రగాళ్ళు ముగ్గులు వేస్తారని,ముగ్గులను చూసి ఎవరూ భయపడవద్దని అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు.



# పదవీ విరమణ వయసు పెంపు తగదు

*కేసముద్రం, జనవరి 15, (ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ వయసును పెంచాలన్న ప్రభుత్వ దృక్పథాన్ని మార్చుకోవాలని టిపిటిఎఫ్ మండల అధ్యక్షుడు గుండు సురేందర్ అన్నారు. ఇప్పటికే సీనియర్ ఉద్యోగులందరు వయోభారంతో, దీర్ఘకాలిక వ్యాధులతో సతమతమవుతున్నారని, సక్రమంగా విధులు నిర్వర్తించలేకపోతున్నారని అన్నారు. ఈ నిర్ణయం విద్యార్థుల చదువులపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని, ఆర్థికలోటుకు ఇది పరిష్కారం కాదని, ప్రభుత్వం మరో ప్రత్యామ్నాయం ఆలోచించాలని అన్నారు. ఉద్యోగుల పదవీవిరమణ వయసు పెంపు నిర్ణయం నిరుద్యోగులకు శాపంగా మారనుందన్నారు. ప్రస్తుతం పదవీ విరమణ పొందుతున్న ఉపాధ్యాయులకు తక్షణమే వారికి అందాల్సిన ఆర్థిక ప్రయోజనాలను అందజేయాలని డిమాండ్ చేసారు. ఆర్థిక పరిస్థితుల సాకుతో గత ప్రభుత్వం పదవీ విరమణ వయసును మూడు సంవత్సరాలు పెంచి చేతులు దులుపుకుందని, ఇప్పుడు ఈ ప్రభుత్వం కూడా పదవీ విరమణ వయసును ఇంకా పెంచాలని యోచించడం ఎంతమాత్రం సరైందికాదన్నారు. దీనిని విరమించుకోవాలని ఆయన కోరారు.

# ఎఐకెఎంఎస్ సదస్సు జయప్రదం చేయాలి

*గూడూరు, జనవరి 15, (ప్రభాతవార్త*

ఈనెల 17న కొత్తగూడ మండల కేంద్రంలో నిర్వహించనున్న ఎఐకెఎంఎస్ ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల ఏరియా కమిటీ సదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి ప్రతాప్‌రెడ్డి కోరారు. ఈమేరకు మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన వాగ్దానాలను అన్నింటిని అమలు చేయాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం రైతాంగ సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గత ప్రభుత్వాల తీరునే ఈ ప్రభుత్వం కూడా అనుసరిస్తున్నదన్నారు. పోడు రైతులకు హక్కు పత్రాలను ఇప్పించే దిశగా ఎఐకెఎంఎస్ అలుపెరుగని పోరాటాలు చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీ జిల్లా కమిటి సభ్యుడు దొంతోజు ఉపేందర్, పివైఎల్ నాయకుడు జోగ రణధీర్, సోమ్లా, సురేష్, సుందర్, బాబన్న పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాన్ని ఆపండి!

**కమిషనర్ కు ఫిర్యాదు**

*పరకాల, జనవరి 15 (ప్రభాత వార్త )*

ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలమును అక్రమ నిర్మాణాన్ని ఆపాలని బాధితుడు పరకాల మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితుడు ఒంటేరు చేరాలు మాట్లాడుతూ తన తండ్రి వెంకటయ్య కు చెందిన స్థలం 1989లో అప్పటి ఎమ్మెల్యే, ఒంటేరు జయపాల్ పట్టణంలోని మాదారం కాలనీలో ప్రభుత్వ భూమిలో 130



చదరపు గజాల నివేశన స్థలం ఇచ్చారన్నారు . అప్పుడు సర్వే నెంబర్లు: 710, 711, 712, 713, 714, 716, 717, 644, 641, 642, 654, 612, 653, 706, 709 గల భూమిని ప్రభుత్వం కొనుగోలుచేసి లబ్దిదారులకు పంపిణీ చేశారన్నారు . ఆ సమయంలోనే తనకు కూడా భూమిని ఇచ్చారు. జనవరి 27 2003 న నాటి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి భూమి పట్టా ఇవ్వాలని అప్పటి తహసీల్దారును ఆదేశించారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ఒంటేరు జయపాల్ 130 చ.గ భూమిని ఇవ్వాలని అప్పటి కలెక్టర్ కు , ములుగు ఆర్డీవో లకు రెఫర్ చేశారని తెలిపారు . అప్పటి సబ్ కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ తనకు పట్టా ఇవ్వాలని అప్పటి తహసిల్దారు ఆదేశించారని, సంబంధించిన పత్రాలు ఉన్నాయన్నారు . కేటాయించిన స్థలంలో రూ. 30 వేల వరకు ఖర్చుచేసి బేసిమెంట్ వరకు కూడా నిర్మించుకున్నానని ఆర్థిక కారణాల వల్ల మిగిలిన పనులు చేయలేదన్నారు. తనకు కేటాయించిన భూమిలో కొందరు అక్రమ నిర్మాణం చేస్తున్నారని, దీని వల్ల భూమిని కోల్పోయే అవకాశాలున్నాయన్నారు. క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి ప్రభుత్వం నాకు కేటాయించిన స్థలంలో మున్సిపల్ శాఖ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా చేపట్టిన అక్రమ నిర్మాణ పనులను ఆపివేసి బాధ్యులపై చర్యలు తీసుకొని 130 చ.గ స్థలాన్ని కాపాడాలని బాధితుడు ఒంటేరు చేరాలు వేడుకున్నారు.

# చెన్నకేశవస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి

*చెన్నారావుపేట, జనవరి 15, (ప్రభాతవార్త*

మండలంలోని లింగగిరి గ్రామంలో గల శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామిని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దర్శించుకున్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలో గుట్టపై ఉన్నటువంటి ఆలయానికి చేరుకొని సాంప్రదాయ బద్దంగా స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే సమీపంలో ఉన్నటువంటి పెద్దమ్మతల్లి ఆలయంలో సైతం ఎమ్మెల్యే పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్దికి తనవంతు కృషి ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ప్రజలంతా పాడిపంటలు, శాంతి సౌభాగ్యాలతో ఉండాలన్నారు. అనంతరం మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలోని హర్యానాయక్‌తండాలో జరిగిన దుర్గామాత వేడుకల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. వీరి వెంట మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పిసిసి సభ్యులు రంజిత్‌రెడ్డి, రామానంద్, మండల పార్టీ అధ్యక్షుడు భూక్యగోపాల్‌నాయక్, మొగిళి వెంకటరెడ్డి, కేతిడి వీరారెడ్డి, సిద్దెన రమేష్, మంద యాకయ్యగౌడ్, తప్పెట రమేష్, మంచాల సదయ్య, తూటి పావనిరమేష్, బండి హరీష్, చీకటి పెద్ద రాజు, పులుచేరు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# జన సముద్రంలో వీరన్న జాతర

## కోర మీసాలోడి భక్తులుకోడే మొక్కులు

## ఆకర్షణీయంగా ఎడ్లబండ్లు మేకల రథం

*భీమదేవరపల్లి జనవరి 15 ప్రభాతవార్త:*





తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన వీరభద్ర దేవాలయ ప్రాంగణం జన సముద్రంతో నిండిపోయింది. సంక్రాంతి పర్వదినమున బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రోజునవివిధ మండలాలైన హసన్పర్తి ఎల్కతుర్తి హుజురాబాద్ జమ్మికుంట హుస్నాబాద్ అక్కన్నపేట జనగాం ధర్మసాగర్ భీమదేవరపల్లి మండలాల నుండి ఎడ్లబండ్లతో రథాలను దేవస్థానం చుట్టూ తిరుగుట వలన సమస్త పీడలు తొలగి భోగభాగ్యాలతో ఆయురారోగ్యాలు కలిగేందుకు దేవస్థానం చుట్టూ ఎడ్లబండ్ల రసాలతో తిరుగుటం వలన కలుగునని ఇక్కడి ఆనవాయితీ.. అర్ధరాత్రి వేలేరు గ్రామస్తులు మేకల రథం తిరుగుటతో పాటు సమస్త భక్తులు వారి వారి వాహనంతో ఆలయ ప్రదక్షిణలు జరుగుతాయి. బుధవారం రోజున బ్రహ్మోత్సవాల్లో భాగంగా కనుమ ఉత్సవము మొదట గణపతి పూజ పుణ్యావాచనము మండప పూజ నందీశ్వర పూజ హారతి మంత్రపుష్పము బలిహారము అర్చకులు వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించినారు. యజమానులకు సహాయకారిగా ఉండేందుకు మూగజీవులను ఆరాధించే రోజుగా కనుమ పండుగ అంగరంగ వైభవంగా జరిగినది. వీరన్న జాతర జన సముద్రపు తో నిండిపోయి తండోపతండాలుగా తరలివస్తుండడంతో కోరికలు తీరేందుకు కోడె మొక్కలను, గుమ్మడి కాయ , కోర మీసాలను, వీరన్న కు సమర్పించి భక్తులు దర్శించుకున్నారు. జన జాతర నిండిపోవడంతో సిఐ పులి రమేష్ స్థానిక ఎస్సై సాయి బాబు ఇలాంటి అవాంఛనీయమ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తుతో జాతర నిర్వహిస్తూ ప్రశంసలు పోతున్నారు. భక్తుల సౌకర్యార్థం కల్పించేందుకు ఆలయ ఈవో కిషన్ రావు ఉత్సా కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా ఉత్సవ కమిటీ సభ్యులు ఆలయ సిబ్బంది అర్చకులు కృషి చేయడం అభినందనీయం.



## నేటి నుంచి గిరిజనుల ఆర్జీలు తీసుకునేందుకు నిర్ణయం

*జనగామ టౌన్, జనవరి 15 ప్రభాతవార్త :*

నేటినుంచి గిరిజనులకు సంబంధించిన ఆర్జీలను తీసుకునేందుకు నిర్ణయించినట్లు జనగామ,హన్మకొండ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హన్మకొండ, వరంగల్, జనగామ జిల్లాలకు చెందిన గిరిజనులు ప్రాజెక్టు అధికారి, ఐటీడీఏ, ఏటూరునాగారం హన్మకొండ జిల్లాలోని క్యాంపు కార్యాలయంలో ఈనెల 17వ తేదీ (శుక్రవారం) ఉదయం 11గంటల నుంచి గిరిజనులకు సంబంధించిన ఆర్జీలను తీసుకునేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఈసందర్భంగా హన్మకొండ, వరంగల్ జిల్లాతోపాటు జనగామ జిల్లాకు చెందిన గిరిజనులు తమయొక్క ఆర్జీలను ఏమైనా ఉన్నచో అంబేద్కర్ భవన్ ఎదురుగా ఉన్న ప్రాజెక్టు అధికారి క్యాంపు కార్యాలయంలో సమర్పించగలరని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా మాయావతి జన్మదిన వేడుకలు

*జనగామ టౌన్, జనవరి 15 ప్రభాతవార్త :*

యుపీ మాజీ సీఎం మాయావతి 69వ జన్మదిన వేడుకలను బుధవారం బీఎస్పీ జనగామ జిల్లా అధ్యక్షుడు మడిపడిగ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంలోని విజయ గార్డెన్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కేక్ కట్‌చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా నియోజకవర్గ సభ్యుడు నిర్మల రత్నం, జిల్లా ఉపాధ్యక్షులు రాపాక శ్రీశైలం, జనగామ అసెంబ్లీ ఇన్‌చార్జి మల్లేశ్, జనగామ అసెంబ్లీ అధ్యక్షుడు అర్జున్, జిల్లానాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



## కేయూ ఇంటర్ యూనివర్సిటీ మహిళల రెజ్లింగ్ జట్టుఎంపిక

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 15 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ మహిళల రెజ్లింగ్ జట్టును ఎంపిక చేసినట్లు క్రీడాకార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పంజాబ్ రాష్ట్రంలో బటిండాలోని గురుకాశి యూనివర్సిటీలో జరిగే పోటీలలో ఈజట్టు పాల్గొంటుందని క్రీడా కార్యదర్శి తెలిపారు. క్రీడాకారులకు కేయూ ఉపకులపతి ఆచార్యకే ప్రతాపరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అభినందనలు తెలిపారు






## ప్రార్థించే పెదాల కన్న సహాయం చేసే చేతులు మిన్న.

### మృతుని కుటుంబానికి బిఆర్ ఎస్ నేత సహాయం..

*.ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండలంలోని ఇంద్రనగర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన బి ఆర్ ఎస్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల,రాజ్ కుమార్ మృతి చెందిన తాడూరి కొమురయ్య మృతి చెందడం భాధకరమని కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేస్తూ ప్రగడ



సంతాపం తెలిపి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేయడం జరిగిందని కుటుంబసభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు అంబాల రాజ్ కుమార్ తో పాటు అంబేద్కర్ గ్రామ శాఖ ఆధ్యక్షులు సందెల,నరేష్ , మాజీ వార్డ్ సభ్యులు, కడారి సందీప్, సాతురి నరేష్, మిట్టపల్లి దినేష్,కడారి సురేష్, సాత్తూరి సురేష్ జన్ను వంశీ, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమ నాయకుడు హఠాత్ మరణం

## నివాళులర్పించిన ప్రముఖులు

*భీమదేవరపల్లి జనవరి 15 ప్రభాతవార్త:*

ప్రజా ఉద్యమ నాయకుడు మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన జేఏసీ నే బహుజన్ సమాజ్ పార్టీ సీనియర్ నాయకుడు చెప్పాల ప్రభాకర్ గుండెపోటుతో మంగళవారం అంతిమ శ్వాస విడిచాడు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ధర్మారం గ్రామానికి చెందిన ప్రభాకర్ (54) గత 30 ఏళ్లుగా బహుజన:సమాజ్ పార్టీలో క్రియాశీల పాత్ర పోషిస్తూ హుస్నాబాద్, హుజురాబాద్ ప్రాంతంలో బహుజన సమాజ్ పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేశాడు . బహుజన్ సమాజ్ పార్టీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా కొనసాగిన సమయంలో కాన్షిరాం ను కరీంనగర్ రప్పించి పెద్ద ఎత్తున సభ నిర్వహించి సభను విజయవంతం చేశాడు. ఆయన హుజురాబాద్ నియోజకవర్గం నుండి బీఎస్పీ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఈ ప్రాంతంలో దళిత బహుజన ఉద్యమాల్లో క్రియాశీల పాత్ర పోషించి అంబేద్కర్ భావాజాల వ్యాప్తి కోసం విశేషంగా కృషి చేశాడు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రధాన భూమికను పోషించిన ఆయన హనుమకొండ జిల్లా జెఏసి కన్వీనర్ గా కొనసాగుతున్నారు. దళితుల అన్యాయం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలపై జరుగుచున్న అరాచకాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో ప్రభాకర్ విశేషంగా కృషి చేశాడు. ప్రభాకర్ భార్య జ్యోతి గత ఏడాది అనారోగ్యంతో కన్నుమూయగా గత ఆరు నెలల క్రితం ప్రభాకర్ గుండె శస్త్ర చికిత్సచేపించుకున్నాడు. కాగా మంగళవారం ఉదయం ఇంటి వద్ద గుండెనొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఆయనను ప్రైవేటు వాహనంలో ముల్కనూరులోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు . మృతునికి ఇద్దరు కుమార్తెలున్నారు. కాగా ప్రభాకర్ మరణ వార్త తెలియగానే జిల్లాలోని అంబేడ్కర్ వాదులు బహుజన వాదులు పెద్ద ఎత్తున తరలివచ్చి మృతదేహం వద్ద నివాళులర్పించారు . మాజీ ఎమ్మెల్యే తాడికొండ రాజయ్య సిద్దిపేట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కేడమ్ లింగమూర్తి, నాయకులు కవ్వచ్లక్ష్మారెడ్డి దేగల సారయ్య ఉద్యమ నేత అభిమానులు నాయకులుఅంతిమయాత్రలో పాల్గొని నివాళులర్పించారు.



# లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ

### - ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఈనెల 26నుంచి అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. బుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా జిల్లాలోని జనగామ, స్టేషన్‌ఘనపూర్, పాలకుర్తి నియోజకవర్గాల వారీగా ఆర్డీఓలు, ఎస్డీసీలు, తహసీల్దార్‌లు, ఎంపిడిఓలు, ఎంపీఓలు, ఎంఏఓలు, మండల ప్రత్యేకఅధికారులు, ఇతర సంబంధిత అధికారులతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 26న అమలు చేయనున్న నాలుగుసంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్లు విధివిధానాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించి, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమపథకాల అమలును ఈనెల26న ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లా, మండలస్థాయి అధికారులందరూ నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. గ్రామ సభలను పక్కాగా నిర్వహించాలని, ఈ నెల16 నుంచి 20వరకు చేపట్టే క్షేత్రస్థాయి సర్వేలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా పూర్తిచేయాలని, అలాగే 16 నుంచి 20 వరకు లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారీలో అలసత్వం వహిస్తే కఠినచర్యలు తప్పవని, 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామ సభలు పక్కాగా జరిగే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, 21 నుంచి 25 వరకు డేటాఎంట్రీలో తప్పులు దొర్లకుండా చూడాలని, ఫ్లెక్సీలు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, అన్నిగ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులో ప్రచురించాలని, గ్రామసభల్లో వచ్చే ఫిర్యాదులపై రిజిస్టర్‌లను, కంట్రోల్ రూంలను ఏర్పాటు చేసి, అర్జీలను స్వీకరించాలని, ఈసర్వే, గ్రామసభలపట్ల ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని, విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు.

**- రైతు భరోసా పథకం..:**

రాష్ట్రప్రభుత్వం వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకుగాను వ్యవసాయ యోగ్యమైన భూములకు పంటపెట్టుబడి సాయంకింద ఎకరాకు రూ.6వేల చొప్పున రెండు విడతలుగా రూ.12వేల భూభారతి (ధరణి) పోర్టల్‌లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతుభరోసా చెల్లిస్తుందని, అలాగే ఇళ్లు (లేదా) కాలనీలుగా మారిన అన్నిరకాల భూములు, రియల్ ఎస్టేట్ భూములు, లేఅవుట్ చేసిన భూములు, నాలా కన్వర్షన్ చేసిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రభుత్వ ప్రాజెక్టులకోసం సేకరించిన భూములు, రాళ్ళు, రప్పలు, గుట్టలతోనిండి, సాగుకు అనువుగాలేని భూములను గుర్తించి, తొలగించాలని సూచించారు. ఈనెల 16వ తేదీ నుంచి ప్రతిరెవెన్యూ గ్రామాల వారీగా ఏఈఓ, ఆర్ఐ, సర్వేయర్‌లు ఒక బృందంగా ఏర్పడి, కలిసికట్టుగా పనిచేయాలని, ఇందుకోసం ఆయా మండలాల తహసీల్దార్, మండల వ్యవసాయాధికారి బాధ్యులుగా ఉంటారని, వారు సంయుక్తంగా జాబితాలోని అన్ని సర్వేనంబర్‌లను క్షేత్రస్థాయిలో సందర్శించి, వ్యవసాయానికి యోగ్యం కానీ భూములను ధృవీకరించుకోవాలని ఆదేశించారు. 3 లేదా 4 గ్రామాలకు కలిపి ఒక మండలస్థాయి క్లస్టర్ నోడల్ అధికారిని నియమించాలని, అలాగే ఈ ప్రక్రియ మొత్తాన్ని మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులన్నీ క్రోడీకరించుకోవడంతో పాటు గ్రామాల మ్యాపులను పరిశీలించాలన్నారు. ఈయోగ్యం కాని భూముల జాబితాను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా రూపొందించాలని, ఈ జాబితాను గ్రామసభల్లో ప్రదర్శించాలని, చదివి వినిపించాలని, చర్చించిన తర్వాతనే వెల్లడించాలని తెలిపారు.

**ఇందిరమ్మ ఆత్మీయ భరసాపథకం..:**

ఇందిరమ్మ ఆత్మీయభరోసా పథకం కింద భూమిలేని వ్యవసాయ కూలి కుటుంబానికి రూ. 6వేల చొప్పున రెండు విడతలుగా రూ.12వేల నగదుసాయం అందించనున్న నేపథ్యంలో 2023-24 సంవత్సరానికి గాను కనీసం 20రోజులు ఉపాధిహామీ పనిదినాలు పూర్తిచేసుకున్న భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఇందుకోసం రాష్ట్రస్థాయి నుంచి జిల్లాల వారీగా వచ్చిన ముసాయిదా అర్హుల జాబితాలో లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియలో భాగంగా ఉపాధి హామీ కూలీ గుర్తింపు కార్డును, ఆధార్ కార్డుతో లింక్ చేయాలని, లేని వాటిని నవీకరించాలని, ఈ ప్రక్రియకు బాధ్యులుగా ఎంపిడిఓ ఉంటారని, ఎంపిడిఓలు, ఎంపిఓలు సమన్వయంతో పనిచేయాలని, అలాగే ప్రతి గ్రామ సభల్లో ఈ జాబితాను ప్రచురించాలని, చదివి వినిపించాలని, ఎలాంటి అపోహలు తలెత్తకుండా గ్రామ సభల్లో చర్చించి, ఆమోదించడం జరుగుతుందని సూచించారు. ఒకవేళ ఏమైనా అభ్యంతరాలు గ్రామ సభల్లో వస్తే, వాటిని స్వీకరించి, పరిశీలించి, పది రోజుల్లోగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**- కొత్తరేషన్ కార్డులు..:**

కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు) పథకంలో భాగంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్రస్థాయి నుంచి అన్ని జిల్లాల వారీగా కులగణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని పేద కుటుంబాల జాబితా ప్రకారం పరిశీలించాలని, ఇందుకోసం జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), డీసీఎస్ఓ పర్యవేక్షకులుగా వ్యవహరించాలని, మండల స్థాయిలో ఎంపిడిఓ, మున్సిపాలిటీలో మునిసిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు బాధ్యులుగా ఉంటారని, అలాగే భూములు, ఆదాయం తదితర అంశాలను రెవెన్యూ ఇన్స్పెక్టర్‌లు గుర్తించాలని, పంచాయతీ కార్యదర్శులు కుటుంబాల వివరాలను సేకరించాలని సూచించారు. అందుకు సంబంధించిన ఫీల్డ్ వెరిఫికేషన్ ఫార్మ్‌లో కుటుంబాల సమగ్ర వివరాలను తప్పులు లేకుండా నమోదుచేసి, ఈముసాయిదా జాబితాను గ్రామ, వార్డు సభల్లో ప్రదర్శించాలని, చదివి వినిపించాలని, చర్చించిన తర్వాతే అమోదించడం జరుగుతుందని స్పష్టంచేశారు. అలాగే ఒక రేషన్ కార్డు ఒక వ్యక్తికి ఒకే చోట ఉండాలన్నారు. గ్రామీణంలో వార్షిక ఆదాయం రూ.1.50ఉండాలని, అర్బన్‌లో రూ.2లక్షలుగా ఉండాలన్నారు.

**-ఇందిరమ్మ ఇళ్ల పథకం..:**

ఇందిరమ్మ ఇళ్లపథకం కింద జీఓ నంబర్ 7ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న గృహాలు, ఇళ్లు లేనివారు, పూరిగుడిసెలు ఉన్నవారు, అద్దె ఇళ్లలో నివాసం ఉన్నవారు, నిర్మాణానికి స్థలం ఉన్నవారు అర్హులను తెలిపారు. ఇందులో భాగంగా మట్టి గోడలు, పైకప్పులేని గృహాలు, వితంతువులకు, భూమిలేని వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య కార్మికులు, దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇందుకోసం ఈనెల 18లోగా ఎంపిడిఓలు, మునిసిపల్ కమిషనర్ లాగిన్ లలో ఎటువంటి లోపాలు దొర్లకుండా సూపర్‌చెక్‌ను పూర్తిచేయాలని ఆదేశించారు. ఒక కుటుంబానికి ఒకటే ఇల్లు కేటాయించేందుకు గాను ఏఐ, జియో ట్యాగింగ్ ద్వారా డీడూప్లికేషన్ చేయాలని సూచించారు. అలాగే ఏమైనా పొరపాట్లు ఉంటే పీడీహౌసింగ్‌కు పంపించాలని, వివరాలను సరిదిద్దేందుకు ఎడిట్ ఆప్షన్ కల్పించినట్లు వివరించారు. అదే విధంగా గ్రామ సభల నిర్వహణకు యాక్షన్‌ప్లాన్‌ను తయారు చేయాలని, గ్రామసభలకు ఆర్ఐ, ఏఈఓ, పంచాయతీ కార్యదర్శి బృందంగా ఏర్పడాలని, వార్డు సభలకు వార్డు అధికారి, డిప్యూటీ తహసీల్దార్, ఏఈ బృందంగా ఉండాలని, 4లేదా5 గ్రామాలకు కలిపి క్లస్టర్‌వారీగా ఎంపిడిఓ, తహసీల్దార్, సూపరింటెండెంట్ సమన్వయ బృందంగా నియమించాలని సూచించారు. ఈ మొత్తం సంక్షేమ పథకాల ప్రక్రియలు మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ ప్రక్రియకు సరిపడా కంప్యూటర్‌లను ఏర్పాటు చేయాలని, డేటాఎంట్రీ ఆపరేటర్‌లను అందుబాటులోకి తీసుకోవాలని, ప్రతిక్లస్టర్ వారీగా ఒకసిస్టమ్ ఉండాలన్నారు. అలాగే ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రతులను, గ్రామ సభల తీర్మాన ప్రతులను సురక్షితంగా, ఎంతో జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ఈ సమీక్షలో ఆర్డీవోలు గోపీరామ్, వెంకన్న, యూనిట్ 1, 2ల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, ఏఓ మన్సూర్, డీఆర్డీఏ వసంత, డీపీఓ స్వరూప, డీఏఓ రామారావునాయక్, డీసీఎస్ఓ సరస్వతి, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏడీ సర్వే అండ్ ల్యాండ్స్ మన్యంకొండ, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, మునిసిపల్ ప్రత్యేక అధికారులు, అన్నిమండలాల ఎంపిడిఓలు, ఎంఏఓలు, డిప్యూటీ తహసీల్దార్‌లు, ఆర్ఐలు, ఏఈఓలు, సర్వేయర్‌లు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# ఎల్లమ్మ తల్లికి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి బోనం సమర్పణ

### - భక్తులతో అప్యాయత పంచుకున్న దయాకర్‌రావు

*పాలకుర్తి, జనవరి 15 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలంలోని బమ్మెర గ్రామంలో ఆలేటి ఎల్లమ్మ తల్లి జాతర బుధవారం ఘనంగా నిర్వహించారు. పాలకుర్తి శాసనసభ్యురాలు యశశ్విని



రెడ్డి రాజా రామ్మోహన్ రెడ్డి దంపతులు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే బోనమెత్తుకుని సమర్పించారు. మహిమగల తాటి చెట్టుకు పూజలు చేశారు. జాతరలో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. ఎమ్మెల్యే మాట్లాడుతూ. భారతీయ సంస్కృతిలో ఎల్లమ్మ తల్లి వంటి దేవతలు ప్రజలకు ధైర్యం, శక్తి, భక్తి ప్రేరణను అందిస్తారన్నారు. జాతరలు మతపరమైన ఆధ్యాత్మికతను మాత్రమే కాకుండా సంప్రదాయాలను రక్షించేందుకు మార్గం చూపుతాయన్నారు. మాజీ మంత్రి దయాకర్ రావు జాతరలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. భక్తులతో ఆప్యాయంగా మాట్లాడి సందడి చేశారు. చిన్నారులను దగ్గరకు తీసుకున్నారు.

# బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

*బచ్చన్నపేట, జనవరి 15 ప్రభాతవార్త :*

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ అక్రమ అరెస్టుకు నిరసనగా బుధవారం జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా



రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాలమేరకు కౌశిక్‌రెడ్డి పరామర్శించడానికి వెళ్తున్న బచ్చన్నపేట బిఆర్ఎస్‌పార్టీ పట్టణఅధ్యక్షులు గంధమల్ల నరేందర్, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఎండి.జావిద్, పార్టీ మండలనాయకులు బొమ్మేన సందీప్ గౌడ్, వడ్డేపల్లి యకంరెడ్డి, తప్పెట్ల వినోద్‌కుమార్ బచ్చన్నపేట మండల పోలీస్ వారు ముందస్తు అరెస్టు చేయడం జరిగింది.

# నేటినుంచి ప్రభుత్వ పథకాలపై గ్రామసభలు

*బచ్చన్నపేట, జనవరి 15 ప్రభాతవార్త :*

నేటి నుండి ప్రభుత్వ పథకాలపై గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో మల్లికార్జున్ తెలుపారు. రైతుభరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్తరేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు మొదలకు వాటి గురించి ఈనెల 16నుండి 20వ తేదీ వరకు ఫీల్డ్ వెరిఫికేషన్, గ్రామసభలు ఈనెల 21నుండి 24తేదీ వరకు నిర్వహించబడునని తెలిపారు.

## అయ్యప్ప ఆలయంలో ప్రత్యేకపూజలు

నర్సంపేట, జనవరి 15, ప్రభాతవార్త

మకరజ్యోతి దర్శనం పురస్కరించుకొని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప



దేవాలయం ప్రాంగణం యందు ఆలయ కమిటీ స్వామివారి ఆభరణాలు నగరంలో శిరస్సుపై ధరించి ఊరేగింపుగా ఆలయ దర్శనం చేసుకొని జ్యోతులు వెలిగించారు. కమిటీ బృందం చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా, సైఫా సురేష్, చింతల కమలాకర్‌రెడ్డి, దొడ్డ రవీందర్‌గుప్తా, మాదారపు చంద్రశేఖర్, శ్రీరాంఈశ్వరయ్య, శ్రీరాముల శంకరయ్య, బండారుపల్లి చెంచారావు, పాలకుర్తి శ్రీనివాస్, వజినపల్లి శ్రీనివాస్, దొడ్డ వేణు, మల్యాల రాజు, భరత్, కార్తిక్, ఆలయ గుమస్తా, దేశిరాములుతో పాటు కమిటీ బృందం స్వాములు భక్తులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పెద్దిని కలిసిన నాయకులు

నల్లబెల్లి, జనవరి 15, ప్రభాతవార్త

మండలంలోని సంక్రాంతి కనుమ పర్వదినం సందర్భంగా నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డిని వారి స్వగృహంలో నల్లబెల్లి



బిఆర్ఎస్ మండల కమిటీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డా.బానోతు సారంగపాణి, పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వర్‌రావు, క్లస్టర్ ఇంచార్జులు ఇంగ్లి శివాజీ, మామిళ్ల మోహన్‌రెడ్డి, నల్లబెల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్, పాండవుల రాంబాబు, మాటూరి హరీష్, బొమ్మిడి శివరెడ్డి, బోడ సురేష్, శాతవాహన యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ చెన్నమల్ల చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## 'కంది'వారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

చెన్నారావుపేట, జనవరి 15, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలోని కొసవాడలో కంది వారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ మండల యువనాయకుడు కంది కృష్ణచైతన్యరెడ్డి, కంది రవిచైతన్య రెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో యువతులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. సుమారు 105మంది పోటీదారులు ఇందులో పాల్గొని తీరొక్క రంగులతో వివిధ అంశాలపై వేసిన ముగ్గులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ పోటీల్లో రొడ్డ సుకన్య ప్రథమ, గాదరాజ పూజ, ఉప్పునూతుల సమత ద్వితీయ, పర్శ స్రవంతి తృతీయ, అల్లాడి స్రవంతి నాల్గవ స్థానంలో నిలిచారు. వీరితో పాటు పోటిల్లో పాల్గొన్న మిగతా వారికి ప్రోత్సాహక బహుమతులు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మ శక్తిని పెంపొందించేందుకు ఈ పోటీలు దోహదపడుతాయన్నారు. అంతేగాక ఐక్యతకు మారుపేరుగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పునూతుల రాజు, రాయరాకుల శ్రీకాంత్, పర్శ రాజేష్, ఉప్పుల రాంప్రసాద్, వైనాల శ్రీరాం, అఖిల్, కార్తిక్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.





## విప్లవ కార్మిక సంఘాల విలీన సభను జయప్రదం చేయండి

### -ఐఎఫ్‌టియు నర్సంపేట ఏరియా అధ్యక్షులు బరిగెల కుమార్

నర్సంపేట, జనవరి 15, ప్రభాతవార్త

భారత కార్మిక సంఘాల సమైక్య రెండు ఐఎఫ్‌టియు ఈ నెల 18వ తేదిన భద్రాద్రి కొత్తగూడెంలో విలీన సభ జరుగుతున్నాయని ఈ సభను నేటి కార్మిక వర్గం విజయవంతం చేయాల్సిన అవసరం ఉందని నర్సంపేట ఐఎఫ్‌ట్టియు ఏరియా కమిటీ అధ్యక్షులు బరిగెల కుమార్, గొర్రె ప్రదీప్‌లు



పిలుపునిచ్చారు. బుధవారం నర్సంపేటలోని స్థానిక న్యూడెమాక్రసీ పార్టీ కార్యాలయంలో ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు నాయకులు కుమార్, ప్రదీప్‌లు మాట్లాడుతూ భారత కార్మిక వర్గంలో ఐఎఫ్టియుకు ఒక చారిత్రక నేపథ్యం ఉందని 1978లో ఏర్పడినటువంటి ఐఎఫ్టియు నాటి నుండి నేటి వరకు కార్మిక సభ్యుల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తుందని తన చరిత్రను ఎన్నో విజయాలను సాధించిందని ప్రస్తుత పాలకవర్గాలు వృత్తి వ్యతిరేక విధానాలను ఎండగడుతూ కార్మిక వర్గాన్ని సంఘటితం చేస్తుందని సంఘటిత అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ వస్తుందని దేశవ్యాప్తంగా గుర్తింపు కలిగిన సంఘాలు కార్మిక వర్గానికి చేస్తున్న ద్రోహాన్ని వ్యతిరేకిస్తూ బలమైన కార్మిక వర్గ విప్లోవోద్యమ నిర్మాణానికి కృషి చేస్తుందని అన్నారు. నేడు కార్మిక వర్గం దేశంలో అధికారంలో ఉన్నటువంటి పాలకవర్గ పార్టీలు అనుసరిస్తున్న దోపిడి విధానాల మూలంగా కార్మిక వర్గం దక్కుతోచని స్థితిలు ఉన్నాదని అటువంటి కార్మిక వర్గానికి చేయూతనివ్వాల్సిన అవసరం విప్లవ కార్మిక వర్గం మీద ఉందని అందుకు కార్మిక వర్గం ఐఎఫ్‌టియు పక్షాన నిలబడి ఉండాల్సిన అవసరం ఉందని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరుణ్‌అశోక్, గొర్రె ప్రదీప్, శివ, కుశకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఎంపికపై అవగాహన సదస్సు

చెన్నారావుపేట, జనవరి 15, ప్రభాతవార్త

ప్రభుత్వ పథకాల్లో లబ్దిదారుల ఎంపికపై సంబంధిత అధికారులకు బుధవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు



భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్లు వంటి వాటిపై ప్రత్యేక కార్యచరణ రూపొందించిన విషయం తెలిసిందే. దీనిపై గ్రామస్థాయిలో చేపట్టాల్సిన సర్వే తీసుకోవాల్సిన చర్యలు వంటి అనేక అంశాలపైన సంబంధిత గ్రామ ప్రత్యేకాధికారుల బృందానికి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సదస్సులో మండల ప్రత్యేకాధికారి డా.బాలకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జారి చేసిన నియమాల మేరకు అధికార యంత్రాంగం నేటి నుండి ఉదయం 8గంటలకు చేరుకోవాలన్నారు. గ్రామ సభను ఏర్పాటు చేసి లబ్ధిదారులను ఎంపిక చేయాల్సి ఉంటుందన్నారు. ఎలాంటి తప్పిదాలు లోటుపాట్లు లేకుండా ఈ కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. దీనిని మండల స్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీవాణి, తహసీల్దార్ ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

చెన్నారావుపేట, జనవరి 15, ప్రభాతవార్త

మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో మృతుడి కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. గ్రామానికి



చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు అమీనాబాద్ మోడల్‌పాఠశాల వైస్ చైర్మన్ కళకొండ లక్ష్మణమూర్తి, ఇటీవలే అకాల మరణం చెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గ్రామానికి చేరుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. వీరి వెంట మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బాల్నె వెంకన్న, మాజీ సర్పంచ్ అనుముల కుమారస్వామి, అమ్మ రాజేష్, రవికుమార్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నల్లబెల్లి, జనవరి 15, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ గ్రామపంచాయతీ కారోబార్ పెందోట రామ్మోహణచారి అనారోగ్యంతో మృతిచెందడంతో ఆయన కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించారు. ముందుగా మృతదేహంపై పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం శ్రద్ధాంజలి ఘటించి ఆ కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. వీరి వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

-ఘన నివాళి అర్పించిన పంచాయతీ సిబ్బంది....

రామ్మోహణచారి మృతిచెందడంతో తమతో పాటు తోటి ఉద్యోగిగా తలలో నాలికలా అందరిని మందలిస్తు ఉండేవాడని గుర్తు చేసుకుంటూ గ్రామపంచాయతీ ఉద్యోగులు కన్నీటి పర్యంతమయ్యారు. అనంతరం మృతదేహం ముందు శ్రద్ధాంజలి ఘటించి ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు.

-సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో

సిపిఎం పార్టీ సీనియర్ సభ్యులు పెందోట రామ్మోహణాచారి మృతిచెందగా సీపీఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో వారికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. గత 30 సంవత్సరాల నుండి పార్టీ కార్యక్రమాలకు కార్మిక వర్గ కార్యగక్రమాలకు సిఐటియు సభ్యులుగా ఉంటూ సేవలందించారు. వారి మరణం మండల పార్టీకి తీరని లోటు అని మండల పార్టీ కార్యదర్శి కడియాల మనోహర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఈసంపెల్లి బాబు, కోరబోయిన కుమారస్వామి, శ్రీధర్, భూక్య సమ్మయ్య, కడియాల వీరాచారి, బుడిగె సమ్మయ్య, గంగారపు లింగయ్య, పల్లె రవి, ఇస్లావత్ రవి, మేరకుర్తి సారయ్య, నారాయణస్వామి పాల్గొన్నారు.



జయశంకర్ వార్త

# భూ నిర్వాసిత రైతులకు త్వరలో పరిహారం చెల్లించేలా చూస్తాం

**రక్షణతో కూడిన ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి**

**వివాదాస్పద భూములపై స్పష్టత ఉంది**

**ఓసి త్రీ పరిసర గ్రామాల ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటాం**

**భూపాలపల్లి సింగరేణి జనరల్ మేనేజర్ ఎనుగు రవీందర్ రెడ్డి**

*గణపురం జనవరి 15 ప్రభాతవార్త*



భూ నిర్వాసిత రైతులకు త్వరలో పరిహారం చెల్లించేలా చూస్తామని భూపాలపల్లి సింగరేణి జియం ఎనుగు రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం బస్వరాజుపల్లి సమీపంలోని సింగరేణి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రక్షణతో కూడిన ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించామని కార్మికుల సంక్షేమానికి సింగరేణి సంస్థ పెద్దపీట వేస్తుందన్నారు. ముఖ్యంగా ఓ సి త్రీ పరిసర గ్రామాల భూ నిర్వాసిత రైతులకు ఇబ్బంది లేకుండా త్వరలో వారికి పరిహారం అందేలా చూస్తామన్నారు. అదేవిధంగా వివాదాస్పద భూములపై తమకు స్పష్టత ఉందన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలున్నా తమకు నేరుగా తెలపాలన్నారు. ఓ సి త్రీ పరిసర గ్రామాల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటామని ఆయన అన్నారు. త్వరలో నిర్వాసిత గ్రామాల్లో షెడ్యూల్ ప్రకారం వైద్య శిబిరాలు నిర్వహించడంతోపాటు పలు విభాగాల్లో ఉచిత శిక్షణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు జి ఎం ఈ సందర్భంగా తెలిపారు. సంస్థ మనుగడ కోసం ప్రతి ఒక్కరు అంకిత భావంతో పనిచేయాలని 2005 నూతన సంవత్సరంలో ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ మారుతి, ఎరియా ఇంజనీర్ రామకృష్ణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ బిక్షమ య్యవెల్ఫేర్ అధికారులు సాయికృష్ణ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి

*నర్సంపేట, జనవరి 15, ప్రభాతవార్త*




పట్టణంలో కొత్త రేషన్ కార్డుల ఎంపిక కోసం లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని స్థానిక ఆర్డీవో ఉమారాణి తెలిపారు. బుదవారం స్థానిక పురపాలక సంఘంలో మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్ అధ్యక్షతన నూతన ఆహారభద్రత కార్డుల జారీపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను చేపట్టినందున పట్టణంలోని 24 వార్డులలో ఆహార భద్రత కార్డుల కోసం అసలైన లబ్ధిదారులను గుర్తించి ఎంపిక చేయాలన్నారు. సర్వేలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలన్నారు. మున్సిపల్ అధికారుల సమన్వయంతో పనిచేసి లబ్ధిదారులను ఎంపిక చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో కమీషనర్ జోనా, స్థానిక తహసీల్దార్ రాజేష్, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలనపై సదస్సు

*నర్సంపేట, జనవరి 15, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన దరఖాస్తు పరిశీలనపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుదవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మండల స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఇప్పటికే కొన్ని హామీలు అమలు అవుతున్నాయని మిగతా హామీలను పూర్తి చేయడం కోసం దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీనివాసరావు, ఎంపివో రామ్మోహన్, తహసీల్దార్ రాజేష్, వ్యవసాయ అధికారి కృష్ణకుమార్, పంచాయతీ రాజ్ ఏఈ రజినీకాంత్‌లు పాల్గొన్నారు.




## చికిత్స పొందుతు మహిళ మృతి

*చెన్నారావుపేట, జనవరి 15, ప్రభాతవార్త*

చికిత్స పొందుతు మహిళ మృతిచెందిన సంఘటన మండలంలోని ముగ్దుంపురం గ్రామంలో నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కున్సోతు వినోద(65) అనే మహిళ గత ఐదు సంవత్సరాల నుండి అనారోగ్య సమస్యలతో బాదపడుతుందన్నారు. ఈ క్రమంలో ఆరోగ్యం నయం కావడం లేదని మనస్థాపానికి గురైందన్నారు. దీంతో ఈ నెల 12న పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడిందన్నారు. వెంటనే నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరళించగా పరిస్థితి విషమంగా ఉండటంతో వరంగల్‌లోని ఎంజిఎంలో చేర్పించారన్నారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఈ నెల 14న మృతిచెందిందన్నారు. మృతురాలి కుమారుడు బద్రు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## మృతుల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పెద్ది పరామర్శ

*దుగ్గొండి, జనవరి 15, ప్రభాతవార్త*



మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో లాసాని రాదమ్మ నల్లబెల్లి నాగమ్మ, పల్ల లచ్చుమ్మ మృతిచెందారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన మోర్తాల నర్సింగరావు నల్లబెల్లి పోశాలు, తుత్తురు దూడమ్మలను బుదవారం పరామర్శించి ఓదార్చారు. ఎలా జరిగింది. వివరాలు అడిగితెలుసుకున్నారు. ఈ పరామర్శలో మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, సొసైటి చైర్మన్ ఊరటి మైపాల్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి మోర్తాల రాజు, నల్లబెల్లి శోభన్, శ్రీశైలం, లవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వశాంతి సుదర్శన యాగం

**-కన్నుల పండుగగా రంగనాథ గోదాదేవి కళ్యాణం**

**-నేత్రపర్వంగా సీతారామాలంలో ప్రత్యేక పూజలు**

*నల్లబెల్లి, జనవరి 15, ప్రభాతవార్త*

మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నల్లబెల్లి మండల కేంద్రంలో శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో గోదాదేవిరంగనాథస్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. వేకువ జామునే పుణ్యావచనం, ద్వజారోహణం, తోరనబందము, సుప్రబాత సేవలు ఘనంగా నిర్వహించిన అనంతరం విశ్వశాంతి సుదర్శన హోమం అఖండ సమిదెలతో నిర్వహించారు. దేవాలయ అర్చకులు, శాశ్వత దాతలైన కొండా కృష్ణస్వామి దంపతులతో పాటు వారి కుటుంబం ఘనంగా పూజలు నిర్వహించి గోదాదేవి కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ మహత్తర ఘట్టాన్ని చూడటానికి మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పోటెత్తారు. వేకువ జామునుండి సీతారామచంద్రస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. మొత్తానికి నేత్రపర్వంగా సీతారామచంద్రస్వామి ఆలయంలో ఘనంగా పూజలు జరిగాయి.

## తాటి చెట్టు పై నుండి పడి గీతా కార్మికుడికి గాయాలు

*గణపురం జనవరి 15 ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన పుట్ట సంపత్ గౌడ్ అనే గీతా కార్మికుడు మంగళవారం తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారీ కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం సంపత్ సంక్రాంతి పండగ రోజు సాయంత్రం తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో కాలుకు ఉన్న గుయ్యి జారడంతో కింద పడగా చెయ్యి. కాలు. చాతి కి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో చుట్టుపక్కల వారు 108 వాహనంలో భూపాలపల్లి లోని వంద పడకల ఆసుపత్రి తరలించారు. గాయపడ్డ గీతా కార్మికున్ని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం అధ్యక్షుడు మాదాసు రవి. మాజీ అధ్యక్షులు మార్క కుమార్ గౌడ్. మామిండ్ల వెంకటేశ్వర్లు. గౌడ్. ఆరెల్లి శంకర్ గౌడ్. మార్క కొమురయ్య గౌడ్. గౌడ సంఘం కమిటీ సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## అత్యంత వైభవంగా కళ్యాణ మహోత్సవం

*భూపాలపల్లి రూరల్, జనవరి 15, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గొర్లవీడు గ్రామంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం లక్ష పసుపు కొమ్ముల నోము పూజా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ వాసుదేవరెడ్డి భూపాలపల్లి మాజీ ఎంపీపీ మండల విద్యాసాగర్ రెడ్డి, టిఆర్ఎస్ అధినేత టిఆర్ఎస్ నాయకులు బోనగాని రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామినేని రవీందర్, నలిమెల సదయ్య ,ఎల్ఐసి ఏజెంట్ దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఓసి త్రీ లారీ డ్రైవర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

*గణపురం జనవరి 15 ప్రభాతవార్త*



ఓసి త్రీ లారీ డ్రైవర్స్ అసోసియేషన్ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా ఎం కనకయ్య, గౌరవ అధ్యక్షులుగా ఎస్ రవి, ఉపాధ్యక్షులుగా శశి కుమార్ ప్రధాన కార్యదర్శిగా బాలకృష్ణ, కార్యదర్శిగా దేవేందర్, కోశాధికారిగా అశోక్, కార్యవర్గ సభ్యులుగా కుమార్ రెడ్డి శ్రీనివాస్ మల్లేష్ వేణు మహేందర్ రావు, సురేందర్, సలహాదారులుగా వంశీ హకీంపాష, రాజులు ఎన్నికయ్యారు.

## ఉర్సు ఉత్సవాలను సజావుగా నిర్వహించాలి

*పర్వతగిరి, జనవరి 15, ప్రభాతవార్త*



ఉర్సు ఉత్సవాలను సజావుగా నిర్వహించాలని మామునూరు ఏసీపీ తిరుపతి అన్నారు. బుదవారం అన్నారం ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. నేటి నుండి మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఉర్సు ఉత్సవాలు సావుగా నిర్వహించేందుకు అందుకు సహకరించాలని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. సిఐ రాజగోపాల్, పర్వతగిరి ఎస్ఐ భోగం ప్రవీణ్, బొర్డు ఇన్‌స్పెక్టర్ రియాజ్ ఉన్నారు.

# ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించాలి

## -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



*మహబూబాబాద్,జనవరి15,ప్రభాతవార్త:* ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో అర్హులకు అందజేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాలను క్షేత్రస్థాయిలో జిల్లా యంత్రాంగం, మండల అధికారులు, తహశీల్దార్లు, ప్రజాపరిషత్ అధికారులు, పంచాయతీ విస్తరణ అధికారులు బాధ్యతాయుతంగా అర్హులకు అందేవిధంగా చూడాలన్నారు. జిల్లావ్యాప్తంగా వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల ధరఖాస్తులను ఇప్పటికే క్షేత్రస్థాయిలో ప్రత్యేక బృందాల చేత సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నూతన రేషన్‌కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని అందుకోసం ప్రత్యేకంగా అన్ని విభాగాలతో కలిపి ఒక బృందంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధనపు కలెక్టర్‌లు లెనిన్ వత్సల్‌టొప్పో, వీరబ్రహ్మచారి, ఆర్డీవోలు గణేష్, కృష్ణవేణి, డిసిఓ వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈవో పురుషోత్తం, డిఆర్డీవో ప్రాజెక్టు డైరెక్టర్ మధుసూదనరాజు, సిపిఓ సుబ్బారావు, బిసి సంక్షేమశాఖ అధికారి నర్సింహస్వామి, డిఎవో విజయనిర్మల, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్‌కుమార్, డిపిఓ హరిప్రసాద్, సురేష్, డిహెచ్ఓ మరియన్న, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ కాలనీలో ముగ్గుల పోటీలు

*బయ్యారం,జనవరి15,ప్రభాతవార్త:*



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని కాకతీయ కాలనీలో పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామాల్లో భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ సంక్రాంతి పండుగను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎస్సై తిరుపతి మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ మన పిల్లలకు నేర్పించాలని, సంక్రాంతి అందరికి ఇష్టమైన పండుగ అన్నారు. పల్లెల్లో ప్రతి ఇంటి ముందు రంగురంగుల ముగ్గులతో వాకిళ్లు మెరిసిపోయాయి. యువతులు, మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను కనబర్చి బహుమతులు గెల్చుకున్నారు. మొదటి బహుమతి గెల్చుకున్న రూపిరెడ్డి కళ్యాణికి రూ.5116ను ఎస్సై తిరుపతి అందజేయగా, రెండవ బహుమతి గెల్చుకున్న ప్రత్యూషకు చెరుకుపల్లి నర్సయ్య-నాగమణి దంపతులు అందజేశారు. మూడవ బహుమతి అలుగుబెల్లి స్పందన, నాల్గవ బహుమతి చిట్టబోయిన కీర్తిలు గెల్చుకున్నారు. పోటీల్లో పాల్గొన్న 40మంది మహిళలకు కన్సోలేషన్ బహుమతులు చీరెలను అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయనిర్ణేతలుగా ఆర్.వి ప్రసాద్, సాత్విక, రజని, శంకరమ్మ, విక్రం, నంది సుశీల, వీరన్న, శ్రీను,రామకృష్ణ, కాకతీయ యూత్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఘనంగా మకర సంక్రాంతి సంబరాలు

*మరిపెడ,జనవరి15,ప్రభాతవార్త:*



మున్సిపాలిటి కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రజలు సంక్రాంతి పర్వదినంలో భాగంగా మూడవ రోజు కనుమను ఘనంగా జరుపుకున్నారు. గత రెండు రోజులుగా భోగిమంటల కాంతులు విరజిమ్మాయి. భోగిమంటల చుట్టూ ఉత్సాహంగా, ఉల్లాసంగా ఆడిపాడారు. ఉదయం ఆయా కాలనీల్లో ఇండ్లలో రంగురంగుల ముగ్గులతో వాకిళ్లను అందంగా అలంకరించారు. ఆవుపేడతో గొబ్బెమ్మలు పెర్చి అందులో నవధాన్యాలు ఉంచారు. మండలకేంద్రంతో పాటు గ్రామాల్లోని వీదులన్ని రంగులమయంగా మారాయి. చిన్నపిల్లలకు భోగిపండ్లతో తలంటు స్నానాలు చేయించారు. మున్సిపల్ కేంద్రంలోని రామాలయంలో భక్తులు భోగి పూజలు నిర్వహించారు. మండలకేంద్రం, గ్రామాలు, గిరిజన తండాల్లోని యువకులు గాలిపటాలను ఎగురవేశారు. సంక్రాంతి పండగ సందర్భంగా పల్లెలకు తరలివచ్చిన ప్రజలు కనుమ పండగ ముగిసిపోవడంతో తిరిగి పట్టణాలకు వలస బాటపట్టారు. దీంతో రైల్వేస్టేషన్‌లతో పాటు బస్టాండ్‌లు రద్దీగా మారాయి.

## ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ కాన్పులను పెంచాలి

*గార్ల, జనవరి15 ప్రభాతవార్త:*



సాధారణ కాన్పులపై ప్రజలలో అవగాహన పెంచుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ కాన్పులను పెంచేందుకు వైద్యాధికారులు, వైద్యసిబ్బంది నిత్యం కృషి చేయాలని జిల్లా వైద్యాశాఖాధికారి డాక్టర్ మురళిధర్ వైద్యులు, సిబ్బందికి సూచించారు. బుధవారం ఆయన మండల పరిధి ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి ఎఎన్‌సి రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం వైద్యులు, వైద్యసిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడుతు ఆసుపత్రులలో కాన్పుల సంఖ్యపెంచాలని, అందుకు కావాల్సిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జాతీయ ఆరోగ్యకార్యక్రమాలు, వాటి నిర్వహనలపై వివరాలను అడిగి వాటిపై చర్చించారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్యాధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ శ్రావణ్‌కుమార్, డాక్టర్ రామకృష్ణ, పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ టి. శివకుమార్, వైద్యసిబ్బంది ఇస్మాయిల్‌బేగ్, సిబ్బంది, తదితరులున్నారు.


## రైతుసంఘం ఆద్వర్యంలో ఘనంగా పోటీలు

*గార్ల, జనవరి15 ప్రభాతవార్త:*



మండల పరిధి సీతంపేట గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురష్కరించుకొని బుధవారం రైతుసంఘం ఆద్వర్యంలో మహిళలకు ముగ్గులపోటీలు, తాడుగుంజుడు ఆట, ఉట్టికొట్టే ఆటలను ఘనంగా నిర్వహించారు. రైతుసంఘం జిల్లా నాయకులు గడ్డిపాటి రాజారావు ఆటలపోటీల కార్యక్రమాలను ప్రారంభించి మాట్లాడుతు నిత్యం కుటుంబ పనులు, కుటుంబ పోషణ వెసులుబాటు కోసం నిత్యం పనులలో బిజిగా ఉంటున్న మహిళలకు ముగ్గుల పోటీలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. మన సంస్కృతి, సంప్రదాయా లను గుర్తుచేస్తు భవిష్యత్ తరాలకు అందించేలా పండుగల సంధర్భంగా గ్రామాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం పోటీలలో గెలుపొందిన మహిళలు కబ్బాకుల అఖిల ప్రథమం, బాణోత్ సౌజన్య ద్వితీయం, బాణోత్ పద్మ తృతీయం, బోడరుక్కి నాల్గొస్థానంలో నిలిచిన వారికి దాతలు గడ్డిపాటి రాజారావు, ధరావత్ బుజ్జి, పైసా రాజీరెడ్డి, ఎడ్ల వెంకటేశ్వర్లు, ధరావత్ నగేష్, ధరావత్ కైబాబు ఆర్థిక సహకారంతో అందించిన బహుమతులను ఆయన అందజేశారు. ఈకార్యక్రమంలో ధరావత్ కైబాబు, ధరావత్ బుజ్జి, ఎడ్ల వెంకటేశ్వర్లు, పైసా రాజీరెడ్డి, ధరావత్ నాగ, గ్రామపెద్దలు, మహిళలు, యువత, తదితరులున్నారు

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## బయ్యారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీ

### -డియంహెచ్‌వో మురళిధర్

*బయ్యారం,జనవరి15,ప్రభాతవార్త:*



మండలంలోని గంధంపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళిధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలల్లో అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవం అయ్యేలా చూడాలన్నారు. ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిఎస్‌లు రెగ్యులర్‌గా మానిటర్ చేయాలన్నారు. సికెల్‌సెల్ స్క్రీనింగ్, ఎన్‌సిడి స్క్రీనింగ్ నమోదు పెరిగేలా చూడాలని, రెండు వారాలకు మించి దగ్గు ఉన్న వారందరికి టిబి పరీక్షలు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ సారంగం, డాక్టర్ శ్రావణ్, డాక్టర్ ఉస్మాన్,సబ్‌యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, స్టాఫ్‌నర్సు రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి శిక్షణ తరగతులు గిరిజన జాతి అభివృద్ధికి నాంది

### -ఎమ్మెల్యే భూక్య మురళినాయక్

*మహబూబాబాద్ టౌన్,జనవరి15,ప్రభాతవార్త:*



ఇటీవల నాగార్జునసాగర్‌లో టిపిసిసి ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆదివాసి గిరిజన ప్రజాప్రతినిధుల శిక్షణ తరగతులు గిరిజన జాతి అభివృద్ధికి ఎంతగానో దొహదపడుతాయని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. ఇటీవల జరిగిన శిక్షణ తరగతుల్లో పాల్గొన్న టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, జిల్లా అధ్యక్షుడు శంకర్‌నాయక్‌లు బుధవారం ఎమ్మెల్యేను కలువగా ఎమ్మెల్యే వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శిక్షణ తరగతుల్లో ఆదివాసి గిరిజన ప్రజాప్రతినిధులు వారి గ్రహించిన సమాచారంతో గిరిజనులను సామాజికంగా, ఆర్థికంగా, విద్య,వైద్య పరంగా చైతన్యపరుచాలన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి వారి అభివృద్ధికి కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబిసి ఉపాధ్యక్షులు చెన్న సీతారాములు, ఎస్.కె గఫూర్, సంపంగి రామచంద్రు, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగు సత్తెమ్మ మృతి బాధాకరం

*మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి15,ప్రభాతవార్త:*



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు సింగు నర్సయ్య సతీమణి సింగు సత్తెమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడం బాధాకరం అని మహబూబాబాద్ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ మదన్‌గోపాల్‌లోయ అన్నారు. బుధవారం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆమె కుమారులు సింగు శ్రీనివాస్, సింగు రమేష్, తనుజ తదితరులు పాల్గొన్నారు.

# పసుపుబోర్డు ఏర్పాటు చారిత్రాత్మకం

నెల్లికుదురు,జనవరి 15, ప్రభాతవార్త

కేంద్రప్రభుత్వం నేతృత్వంలో జాతీయ పసుపుబోర్డును తెలంగాణకు చెందిన నిజామాబాద్‌లో ఏర్పాటు చేయడం చారిత్రాత్మకం అని మండల కేంద్రానికి చెందిన పలువురు పసుపు రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ప్రధాని నరేంద్రమోడీ,నిజామాబాద్ ఎంపి అరవింద్‌కు చిత్రపటాలకు మంగళవారం క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా పలువురు మండల కేంద్రానికి చెందిన రైతులు మాట్లాడుతూ....అన్ని సుగంధ ద్రవ్యాలపై కాకుండా కేవలం పసుపైన్నే ఈ కొత్త బొర్డు ఏర్పాటు చేయడం పట్ల పార్టీలకతీతంగా ప్రధానినరేంద్రమోడీతోపాటు పసుపు బొర్డు ఏర్పాటుకు కృషి చేసిన ఎంపి అరవింద్ కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.రాష్టంలో పసుపు బొర్డు



ఏర్పాటు కావడంతో పసుపు రైతులకు మద్దతు ధరతోపాటు మంచి భవిష్యత్ ఉండబోతుందని అశిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు అకుల రమేష్,పులి సాంబయ్య,బిట్ల పవన్,ఆకుల యాకయ్య,సులుగు యాదగిరి,నాగరాజు,పులి నర్స య్య,పులి శ్రీనివాస్,లక్కాకుల సూరయ్య,ఆకుల సోమయ్య,పులి రామచంద్రు,ఆకుల రవి,సలుగు వెంకన్న,బిట్ల విక్కి,ఎచ్ రంగస్వామితో పలువురు పాల్గొన్నారు.

**బిజేపి ఆధ్వర్యంలో....**

భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ అశీస్సులతో నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ కృషితో నేడు రాష్ట్రానికి పసుపుబొర్డు ఏర్పాటు చేసుకోవడంతో ఎన్నో ఎండ్ల కళ సాకారమైయిందని బిజేవైఎం రాష్ట్ర కార్యదర్శి,మాజీ ఎంపిటీసి మదన్‌నాయక్ అన్నారు.ఈ మేరకు అంబేద్కర్ సెంటర్లో ప్రధాన మంత్రి మోడీ,ఎంపి అర్వేంద్‌ల చిత్రపటాలకు పార్టీ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా నాయకులు పాపారావు,మాజీ మండల అధ్యక్షులు భవాణిప్రసాద్,మండల నాయకులు యుగేందర్,ఐలయ్య,రమేష్,సురేష్,యాకిరెడ్డి,ప ారికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## లివర్‌వ్యాది గ్రస్తురాలు

### సలీమాకు ఎన్‌జిఎఫ్ రూ.1లక్ష ఆర్ధిక సహాయం

నెల్లికుదురు,జనవరి 15, ప్రభాతవార్త



మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి గ్రామంలో గత కొంతకాలంగా లివర్‌వ్యాదితో బాదపడ్తూ,లివర్‌మార్పిడి కోసం డాక్టర్లు రూ.30లక్షలు ఖర్చు అవుతుందని సూచిండంతో పేదరికంతో ఏమి చేయలేని నిస్సాయస్థితిలో ఉన్న సలీమా అఫరేషన్ ఖర్చులకు కోసం 32మంది సభ్యులతో కొనసాగుతున్న బికేపల్లి ఎన్‌జిఎఫ్ సంస్థ ఇప్పటికే గ్రామంలో ఎంతోమందికి,ఎన్నో విధాలుగా ఆర్ధిక సహాయ సహాకాలు అందిస్తు గ్రామ ప్రజలకు మేమున్నామంటూ అండగా నిలుస్తున్న ఎన్‌జిఎఫ్,ఎన్‌జిఎఫ్‌లో సభ్యులుగా ఉన్న షరీఫ్ తల్లి సలీమాను ఆదుకోవడం కోసం మరో ముందడుగు వేసింది.సంస్థలో ఒకరై అమేరికాలో ఉన్న చిదిరాల రాజు అందచేసిన రూ.50వేల సహాకారంతో పాటు మరో రూ.50వేలను సంస్థ కలిపి ఎన్‌జిఎఫ్ అధ్యక్షులు చిర్ర యాకాంతం గౌడ్,కార్యదర్శి మహిపాల్‌రెడ్డిలు చేతుల మీదుగా బుధవారం సంస్థ తరుపున రూ.1లక్ష అంద చేయడం పట్ల గ్రామప్రజలు ఎన్‌జిఎఫ్ సంస్థను అభినందించడంతోపాటు ఎన్‌జిఎఫ్ అండగా మాకు అండగా ఉండాలని కోరుకుంటూ కృతజ్ఞతలు తెలుపుతున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సలీమాను ఆదుకోవడానికి అఫరేషన్ ఖర్చులకోసం ఎవరికితోచిన విధంగా వారు ఆర్దిక సహాకారం అందించి ఆదుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎన్‌జిఎఫ్ ప్రతినిధులు ప్రభాకర్‌రెడ్డి,శ్రీనివాసచారీ,దిలీప్ కుమార్,చిర్ర వెంకట్,చందు,బొల్లు అశోక్ కుమార్,పెరుమాండ్ల సుమన్,అజయ్,ఎస్‌కె అజీం, ఉమేష్, శ్రీపాల్,ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి క్రీడా సంబరాల ముగింపు

చిన్నగూడూరు,జనవరి15,ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ సమయంలో చిన్నగూడూరు మండలకేంద్రంలో గంగాభవాని ట్రాక్టర్ యూనియన్ వారి ఆర్ధిక సహకారంతో గ్రామ పెద్దలు, యువకుల ఆధ్వర్యంలో క్రీడలను నిర్వహించారు. వాలీబాల్, కబడ్డీ, షటిల్, బ్యాట్మెంటన్, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ క్రీడల్లో యువకులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. క్రీడల్లో విజేతలైన వారికి బహుమతులను అందజేశారు. చిన్నగూడూరు పాఠశాల పిడి జక్కి నాగేశ్వర్, గ్రామ పెద్దలు, యువకులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. క్రీడలకు సహకరించిన గంగాభవాని డాక్టర్ యూనియన్ వారికి గ్రామ యువకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఆటలతో పాఠశాల క్రీడా ఆవరణం,స్థానిక రామాలయంలో పండగ వాతావరణం నెలకొంది.



## ప్రభుత్వ పథకాలపై అధికారులకు శిక్షణ

పర్వతగిరి, జనవరి 15, ప్రభాతవార్త



వరంగల్ జిల్లా పర్వతగిరి ఎంపిడివో కార్యాలయంలో ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత గతల పథకాలైన ఇందిరమ్మ ఇల్లు, రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై బుదవారం రెవిన్యూ అగ్రికల్చర్, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి అధికారులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపివో కల్పన, తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపిడివో శంకర్‌నాయక్, ఎంపివో శ్రీనివాస్, ఏవో ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో యువత సన్మార్గం

నెల్లికుదురు,జనవరి 15, ప్రభాతవార్త



క్రీడలు నిర్వహిస్తే యువత చెడు మార్గాలను వదిలి సన్మార్గంలో నడుస్తారని స్థానిక ఎస్సై మాలోతు సురేష్ అన్నారు.బుధవారం సంక్రాంతి పర్వధినంను పురస్కరించుకుని మండలంలోని నర్సింగపురం బంజర శివారు పత్నితండాలో మండలస్థాయి కబడ్డీ క్రీడలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....చదువుతోపాటు క్రీడలపై యువత దృష్టిసారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పత్ని తండానాయకులు కాలు నాయక్,రవి తదితరులు పాల్గొన్నారు.

# గోవులో ముక్కోటి దేవతలు కొలువుదీరుతారు

**-టిటిడి, హిందూధర్మప్రచార పరిషత్ తిరుపతి జిల్లాశాఖ ఆద్వర్యంలో ఘనంగా గోపూజోత్సవం**

గార్ల, జనవరి15 ప్రభాతవార్త:

కలియుగంలో ఇంటింటా మహాలక్ష్మిగా పూజింపబడే గోవులో ముక్కోటి దేవతలు కొలువుదీరి నిలయంగా ఉంటారని, గోవును పవిత్రంగా పూజించాలని తిరుమల తిరుపతి దేవస్థానం మహబూబాబాద్ జిల్లా ధర్మప్రచార మండలి సభ్యులు మాళోత్ రాములు నాయక్ అన్నారు. ధనుర్మాసోత్స వాలలో ప్రతియేటా కనుమ పర్వదినాన ఆనవాయితీగా నిర్వహించే గోపూజ కార్యక్రమం భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానంలు, హిందూధర్మ ప్రచార పరిషత్ మహబూబాబాద్ జిల్లా శాఖ మనగుడి ఆద్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని భూ,నీలా సమేత శ్రీవెంకటేశ్వరస్వామి కొలువున్న శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో



గోపూజ మహోత్స వంను భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు రామాయణం అచ్యుతాచార్యులు ఆలయంలో స్వామి, అమ్మవారలకు వేదమంత్రోత్స రణాలతో అభిషేకాలు జరిపించి, పట్టువస్త్రాలు, పసుపుకుంకుమ, పండ్లు సమర్పించి, వివిధ రకాల పూలు, తులసిలతో ఘనంగా అలంకరించి భక్తుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణంలో అర్చకులు భక్తులు గోవుకు సమర్పించిన పసుపు, కుంకుమ, గంధం, పూలతో ప్రతే్ యక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మాళోత్ రాములు నాయక్ మాట్లాడుతు పవిత్రమైన ఆవును సాక్షాత్తు విరాట్ స్వరూపంతో పోలుస్తారని, గోవును పూజిస్తే ముక్కోటి సకలదేవతలను పూజించినట్లు అన్నారు. మన పూర్వీకులందరు ఇంటింటా గోవులను పెంచుకుంటు ఇంటి ఇలవేల్పుగా ప్రతి శుక్రవారం పూజించేవారని, పసుపు, కుంకుమలతో ప్రతిశుక్రవారం పూజిస్తే అష్టఐశ్వర్యాలు కలుగుతాయని వివరించారు. ఈకార్యక్రమంలో పర్చూరి కుటుంబరావు, పుల్లఖండం రమేష్‌బాబు, మాజీసర్పంచ్ అజ్మీర బన్సిలాల్, పుల్లఖండం వేణుగోపాల్, వేమిశెట్టి శ్రీనివాస్, పుల్లఖండం సతీష్‌కుమార్, బేతి వెంకటేశ్వర్లు, జక్కుల పాండురంగారావు, కట్టా రమేష్, బేతి సత్యనారాయణ, బేతివేణు, పర్చూరి కనకమ్మ, మాళోత్ మాణిక్యమ్మ, పుల్లఖండం కవిత, వేమిశెట్టి కవిత, విజయ, గంగావత్ భారతి, రమా, బేతి సరోజని, బేతి వాణి, మంగతాయారు, ఉమా, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఎస్సారెస్పీ కాలువకు గండి రైతులకు తీవ్రనష్టం

ఇనుగుర్తి,జనవరి 15, ప్రభాతవార్త



మండలం లోని మిర్యాతండా పరిధిలోరి మంగ్లా తండా వద్ద మంగళ వారం ఎస్సా రెస్పీ కాలువకు గండిపడి పంట పోలాలకు తీవ్రనష్టం వాటిల్లింది, గండిపడిన విషయం తెలుసుకున్న అధికారులు నీటి సరఫరాను నిలిపివేశారు.కాలువ నీటికి ఎదురుచూస్తున్న రైతులకు నిరాశ మిగిలింది. కాగ డిఈ శివకుమారు బుధవారం గండివడిన ప్రాంతాన్ని పరిశీలించారు.

# వైభవంగా మల్లిఖార్జునస్వామి కళ్యాణోత్సవం

## మచ్చర్ల అడవుల్లో భక్తుల సందోహం

## జాతరను సందర్శించిన ఎమ్మెల్యే మురళీనాయక్

## ఎల్లమ్మ కళ్యాణంతో ముగిసిన జాతర

*గూడూరు, జనవరి 15, ప్రభాతవార్త*

మకర సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని మండంలోని మచ్చర్ల అడవుల్లో దేవుడి గుట్టపై మూడు రోజుల పాటు మల్లిఖార్జున స్వామి జాతర వైభవంగా జరిగింది. గత అనేక సంవత్సరాలుగా సంక్రాంతి పండుగకు మచ్చర్లలోని యాదవ కుటుంబాల ఆధ్వర్యంలో ఈ జాతర నిర్వహించడం ఆనవాయితిగా వస్తున్నది. ఇందులో భాగంగా ఈసారి ఈనెల 13 నుండి బుధవారం వరకు జాతర సందడి కొనసాగింది. తొలిరోజు వేడుకల అనంతరం ఈనెల 14న గుట్టపై ఉన్న గుడి ప్రాంగణంలో మల్లిఖార్జునస్వామితో మడేలమ్మ, కేతమ్మల కళ్యాణోత్సవ వేడుకను కన్నుల పండుగగా నిర్వహించారు. ఆరోజు ఉదయం నుండి స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. పెద్దపట్నం తొక్కి భక్తులను అలరించారు. కాళ్యాణోత్సవం తర్వాత ఈ వేడుకకు తరలివచ్చిన భక్తులందరు బోనాలు సమర్పించిన వేడుక ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. దీపాలు వెలిగించి ఉన్న బోనాల కుండలను తలలపై ధరించిన మహిళలు గుడి చుట్టు ప్రదిక్షణ చేసి గుడిలోని దేవతలకు సమర్పించారు. పొర్లు దండాలతో భక్తులు తమ భక్తిప్రపత్తులను చాటుకున్నారు. అనంతరం అదే రాత్రి అక్కడి వేడకలను విరమించి గుట్ట కిందికి దిగిన భక్తులు ఎల్లమ్మతల్లి గుడి వద్ద పూజలు చేసారు. జాతర చివరిరోజైన బుధవారం ఎల్లమ్మతల్లికి పట్నం వేసి అమ్మవారి ముందు ఒగ్గు పాటల మధ్య పూజారులు మేకపోతుకు మత్తగొలిపారు. ఈ సందర్భంగా భక్తుల జయజయధ్వానాలతో అటవీప్రాంతం మారుమ్రోగింది. ఆ తర్వాత బద్దిపోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. దీనితో ఉత్సవాలకు ముగింపు పలకగా జాతరకు తరలివచ్చిన కుటుంబాలు అక్కడే వనభోజనాలు చేసి వచ్చేయేటికి మళ్లీవస్తాం స్వామి అని మొక్కుకొని తిరుగుముఖం పట్టారు.

జాతరను సందర్శించిన ఎమ్మెల్యే.....

మచ్చర్ల అడవుల్లో జరిగిన మల్లిఖార్జున స్వామి జాతరను మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ సందర్శించారు. కళ్యాణోత్సవంరోజు జాతరకు చేరుకున్న ఎమ్మెల్యేకు నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. గుట్టపై ఉన్న ఆలయానికి వెళ్లిన ఎమ్మెల్యే మల్లిఖార్జునస్వామిని దర్శించుకొని మొక్కుకున్నారు. గత సంవత్సరం ఇచ్చిన హామీ మేరకు తన నిధులతో ఏర్పాటు చేసిన సోలార్‌లైట్లు, బోర్‌వెల్‌ను ఎమ్మెల్యే లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆయన వెంట వెళ్లిన నాయకులకు నిర్వాహకులు మల్లిఖార్జునస్వామి చిత్రపటాలను బహుకరించి సన్మానించారు. జాతరను సందర్శించిన వారిలో ఎమ్మెల్యేతో పాటు కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు తదితరులు ఉన్నారు.





## కేసముద్రంలో గంజాయి పట్టివేత

## కారు, సెల్‌ఫోన్లు సీజ్

*కేసముద్రం, జనవరి 15, ప్రభాతవార్త*

కారులో అక్రమంగా రవాణా చేస్తున్న 5 కిలోల గంజాయిని పట్టుకొని రవాణాదారులపై కేసు నమోదు చేసినట్లు మహబూబాబాద్ రూరల్ సిఐ పి సర్వయ్య తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఆయన విలేకరులకు వివరాలు వెల్లడించారు. మండలంలోని కోరుకొండపల్లి క్రాస్‌రోడ్డు వద్ద ఎస్‌ఐ మురళీధర్‌రాజు ఆధ్వర్యంలో సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక కారులో ఇద్దరు వ్యక్తులు గంజాయిని రవాణా చేస్తున్నట్లు గుర్తించి వారి నుండి రూ.1.25 లక్షల విలువైన 5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వైజాగ్ దగ్గరి సీలేరు నుండి నిందితులు ఈ గంజాయిని కారులో తరలిస్తున్నట్లు తెలిపారు. అక్రమరవాణాకు పాల్పడిన నూజివీడుకు చెందిన పఠాన్ అస్లాంఖాన్, చల్లపల్లికి చెందిన వేదుల ప్రదీప్‌కుమార్‌ను అరెస్టు చేసి వారి నుండి 2 సెల్‌ఫోన్లు, రవాణాకు ఉపయోగించిన ఎర్టిగ కారును సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. ఈ దాడుల్లో పాల్గొన్న వారిని జిల్లా ఎస్పీ అభినందించినట్లు తెలిపారు. సమావేశంలో సిఐతో పాటు ఎస్‌ఐ మురళీధర్‌రాజు, పిసిలు ఆర్ రాజు, కె రామకృష్ణ, డి మహేందర్, బి వెంకన్న, కె మధు పాల్గొన్నారు.



## ఎమ్మార్పిఎస్ బహిరంగ సభను జయప్రదం చేయాలి

*కేసముద్రం రూరల్, జనవరి 15, ప్రభాతవార్త*

ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న హైద్రాబాద్‌లో జరిగే డప్పుల ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కంటిపూడి అరుణ్‌మాదిగ, విహెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలెపాక శంకర్‌లు పిలుపునిచ్చారు. బుధవారం సంఘం మండల అధ్యక్షుడు కొమ్ము నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాధిగ 30 సంవత్సరాలుగా ఎబిసిడి వర్గీకరణ కావాలని ఉద్యమం చేసి సాదించుకున్న వర్గీకరణను ఈ రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుచడంలో జాప్యం చేస్తుందన్నారు. వర్గీకరణ కోరుకునే ప్రజలందరు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బాబు, కరుణాకర్, అశోక్, నరేష్, ఉపేందర్, యాకయ్య, సురేష్, కళాకారులు పాల్గొన్నారు.



## విహెచ్‌పిఎస్ సభకు తరలిరావాలి

*గూడూరు, జనవరి 15, ప్రభాతవార్త*

ఈనెల 17న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్‌పిఎస్) సభకు జిల్లాలోని దివ్యాంగులందరు తరలిరావాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి విజ్ఞప్తి చేసారు. అక్కడి ఎస్‌విఎం ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనున్న ఈ సభకు విహెచ్‌పిఎస్ వ్యవస్థాపకులు, ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణమాదిగ హాజరవుతున్నారని అన్నారు. ఎమ్మార్పీఎస్, విహెచ్‌పిఎస్ కార్యకర్తలు తరలిరావాలని కోరారు.




## అబరానంటిన సంక్రాంతి సంబరాలు

## నవోదయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ

*కొత్తగూడ జనవరి 15 ప్రభాత వార్త*

కొత్తగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని గాంధీనగర్ గ్రామం లో సంక్రాంతి సంబురాలు అంబరానింటాయి. ముందుగా గ్రామం లో నవోదయ యూత్ అసోసియేషన్ మరియు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్బంగా గ్రామం లో ముగ్గుల పోటీ నిర్వహించారు.



గ్రామం లోని మహిళాలు యువతులు అందరు ఉత్సాహంగా ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. ముగ్గుల పోటీ కార్యక్రమంనీకి ముఖ్య అతిధిగా మల్లెల రణధీర్ మాజీ సర్పంచ్ గారు పాల్గొని మొదటి బహుమతిని గెలుపొందిన చీనూరి అమూల్య( గొడ్ల వెంకన్న)కుటుంబ సభ్యులకు రూ.3000 నగదు ను అందించారు.అలాగే ముగ్గుల పోటీ లో పాల్గొని గెలుపొందని ప్రతి ఒక్కరు కూడ నిరుత్సాహం పడకూడదని భావించన మన మంచి మనసున్న మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్ సభ్యులందరికి ఒక చీర మరియు టిఫిన్ బాక్స్ లను గిఫ్ట్ గా అందించారు.ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దమనుషులు మల్లెల బాబు. కంగాల నాగేశ్వర్రావు. సిద్దబోయిన లక్ష్మినారాయణ. మల్లెల సారయ్య. సిద్దబోయిన కిషన్.నవోదయ యూత్ అధ్యక్ష కార్యదర్శులు సిద్దబోయిన తిమేష్.యూత్ సభ్యులు.సిద్దబోయిన స్వామి. అరేం స్వామి.పాకాల స్వామి. సిరిగిరి సురేష్.కొట్టె శ్రీనివాస్. వజ్జ వెంకటేష్. యాదగిరి గోవర్ధన్. కరెంట్ సురేష్.మహిళసంఘాల సభ్యులు., యువతి యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్టియు విలీన సభను జయప్రదం చేయాలి.

*కొత్తగూడ జనవరి 15 ప్రభాత వార్త :*

భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు విలీన సభను జనవరి 18న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కామ్రేడ్ పాలడు కృష్ణ స్మారక భవనంలో రెండు ఐ ఎఫ్ టియుల విలీన సభ వాల్పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి పసునూరి రాజమల్లు మాట్లాడుతూ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ వద్దు పర్మినెంట్ ముద్దు ప్రైవేటీకరణ కార్పొరేట్కరణ విధానాలను ప్రతిఘటిస్తూ ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణకై పోరాడుదాం అంటూ జనవరి 18న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో రెండు ఐఎఫ్టియుల వెళ్లిన సభను నిర్వహించడం జరుగుతుందని ఈ విలీనం తో దేశంలో బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించడం కోసం ఉపయోగపడుతుందని వారు అన్నారు.ఈ యొక్క విలీన సభకు ప్రజలు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బూర్కా వెంకటన్న, ఈ శ్రీశైలం, ఆగబోయిన నర్సక్క , ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు గుగ్గిళ్ళ వెంకన్న, రామ్ సింగ్, ఐఎఫ్టియు నాయకులు, కల్తీ రమణయ్య, ఇర్ప శ్రీను, అ యన పోయిన నరేష్, యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.



# తరలి వచ్చిన భక్తులు... ఉప్పొంగిన జాతర

**జాతరలో ఎడ్లబండ్ల సందడి**

**పోలీసుల ఆధ్వర్యంలో పటిష్టబందోబస్తు**

**కన్నుల పండుగగా కొనసాగిన చెన్నకేశవస్వామి జాతర**

**చెన్నారావుపేట, జనవరి 15, ప్రభాతవార్త**

గతంలో పోల్చుకుంటే ఈ ఏడాది భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో చెన్నకేశవస్వామి జాతర భక్తిపారవశ్యంతో పొంగిపొర్లింది. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని లింగగిరి గ్రామంలో గుట్టపై ఉన్న శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయం వద్ద మూడు రోజుల పాటు జాతర కొనసాగుతుంది. ఇందులో భాగంగా సంక్రాంతి పర్వదినాన ప్రధాన జాతర కొనసాగింది.

**భారీగా తరలివచ్చిన భక్తులు....**

కాగా జాతరకు చెన్నారావుపేట-నెక్కొండ, గూడూరు, నర్సంపేట తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. సాంప్రదాయ బద్ధంగా భక్తులు ఆలయంలో క్యూలైన్లో ఉండి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారికి దూపదీప నైవేద్యాలు సమర్పించి పూజలు చేసి కానుకలు చెల్లించుకున్నారు. పాడిపంటలు పిల్లాపాపలతో చల్లంగా ఉండాలంటూ భగవంతున్ని వేడుకున్నారు. అలాగే గుట్ట కింద ఉన్నటువంటి గద్దెవద్ద ప్రదిక్షణలు చేసి కానుకలు సమర్పించుకున్నారు.

**ఎడ్లబండ్ల సందడి...**

జాతరలో ఎడ్లబండ్ల సందడి నెలకొంది. సమీపంలో గిరిజన తండాలు అధికంగా ఉండటంతో ప్రతి యేటా మాదిరిగానే వారంతా పిల్లా పాపలతో తరలివచ్చి గుట్టచుట్టు తిరిగారు. వీరితో పాటే వివిధ రకాల వాహనాలు సైతం ప్రదిక్షణలు చేశాయి. స్వామివారిని తలుచుకుంటూ భక్తులు పూజలు కొనసాగించారు. అలాగే జాతరలో వివిధ రకాల చిరు వ్యాపారులు దుకాణాలు సందడిగా మారింది. అంతేగాక యువతీ యువకులు, పిల్లాపాపలంతా సందడి చేశారు.

**పోలీసులతో పటిష్టబందోబస్తు....**

కాగా చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పటిష్టపోలీసుబందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా జాతర పూర్తయ్యేంత వరకు అడుగడుగునా నిఘా కొనసాగించారు. అలాగే నెక్కొండ సీఐ చంద్రమౌహన్‌తో పాటు నర్సంపేటతో పాటు వివిధ మండలాలకు చెందిన సీఐలు ఎస్ఐలు, సిబ్బంది బందోబస్తు చేపట్టారు. కాగా చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డా.సరోజన ఆధ్వర్యంలో జాతరలో వైద్య శిబిరం నిర్వహించారు. అలాగే గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ రణదీప్, పంచాయతీ కార్యదర్శి శ్యాంప్రసాద్, మాజీ సర్పంచ్ మాదారపు భాస్కర్ చీకటి పెద్ద రాజు, మల్లం సాగర్, చీకటి వెంకన్నల ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించి పటిష్ట చర్యలు తీసుకున్నారు. మొత్తానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా జాతర ప్రశాంతంగా విజయవంతం కావడంతో నిర్వాహకులు, గ్రామ పంచాయతీ, పోలీస్ యంత్రాంగం సంతోషం వ్యక్తం చేశారు.





# వసతిగృహాల్లో మెనూ ప్రకారం భోజనం అందించాలి

**జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

**మహబూబాబాద్, జనవరి15, ప్రభాతవార్త:**



జిల్లాలో ఉన్న అన్ని సంక్షేమ వసతిగృహాల్లో ప్రభుత్వం కల్పించిన మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రత్యేక అధికారులు నిత్యం హాస్టల్‌లను తనిఖీ చేయాలని సూచించారు. ఆహారం సిద్ధం చేసే సిబ్బంది పరిశుభ్రత పాటించాలని, వసతి గృహాల్లో చదువుతున్న పిల్లలకు అందిస్తున్న ఆహారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతినిత్యం విద్యార్థిని విద్యార్థులను గమనిస్తూ ఉండాలని వారి యొక్క మానసిక ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో ప్రత్యేక అధికారులు, సంక్షేమ వసతిగృహాల నిర్వహణపై సమీక్ష సమావేశం, తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అవసరం ఉన్న చోట అదనపు తరగతి గదులు, మరుగుదొడ్ల మరామత్తులు చేయాలని, ఆర్ఓ ప్లాంట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్‌లు లెనిన్ వత్సల్ టొప్పొ, వీరబ్రహ్మాచారి, జెడ్పిసీఈవో పురుషోత్తం, డిఈవో రవీందర్‌రెడ్డి, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా మకరసంక్రాంతి వేడుకలు

**జనగామ టౌన్, ప్రభాతవార్త :**

జనగామ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాల ప్రజలు మకర సంక్రాంతి పర్వదినాన్ని వైభవోపేతంగా జరుపున్నారు. పాఠశాలలకు సేలవులు రావడంతో యువతతో పాటు పెద్దలు, కుటుంబ సమేతంగా వేడుకల్లో భాగంగా చిన్నారులతో పతంగుల పండుగలను జరుపుకున్నారు. పట్టణాల్లో, గ్రామాల్లో వార్డులవారిగా మహిళలతో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. అలాగే పలు ఆలయాల్లో హిందు సాంప్రదాయ ప్రకారం గోమాత పూజలను ఘనంగా జరిపించారు. ఈమేరకు అధికారులు, పోలీసులు సైతం ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా అన్ని వసతులను అందించారు. జఫర్‌గడ్ మండలంలోని అన్ని గ్రామాల్లో మకరసంక్రాంతి వేడుకలను ప్రజలు అంగరంగవైభవంగా కన్నుల పండువగా జరుపుకున్నారు. మొదటగా శివసత్తులు గజ్జల సప్పుడుతో ప్రతీసంవత్సరం ఆనవాయితీగా గ్రామం తిరుగుతూ ఆంజనేయస్వామి గుడివద్ద కొబ్బరికాయ కొట్టి అయినవోలు తీర్థానికి బయలుదేరారు. కార్యక్రమంలో మండల, గ్రామప్రజలు పాల్గొన్నారు. అదేవిధంగా మకర సంక్రాంతి పండుగ సందర్భంగా స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లి జంట పట్టణాల ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో స్థానిక సిరిపురం గార్డెన్‌లో పంచవటి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల క్షేమం కోరుతూ శివపార్వతుల కళ్యాణం, సీతారామచంద్రుల, రుక్మిణి కృష్ణుల, తులసీ, గోదా రంగనాథుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా నువ్వులు, బియ్యం, చక్కెర, పసుపు, కుంకుమ లతో నోమునోచి దేవతలకు సమర్పించన అనంతరం వాటిని అందరు పంచుకున్నారు. ఈవిధంగా ఆర్యవైశ్యులందరూ కుటుంబ సమేతంగా ప్రతిఏటా అందరి క్షేమం కోరుతూ పంచవటి కళ్యాణం నిర్వహిస్తామని ఆర్యవైశ్య సంఘం సభ్యులు తెలిపారు.



# పీఎం కుసుము పథకానికి దరఖాస్తులు ఆహ్వానం..



**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త :**

ములుగు జిల్లా,జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని పోడు భూముల హక్కు పత్రములు కలిగి ఉన్న గిరిజన రైతులకు ఐటిడిఏ ఆధ్వర్యంలో పీఎం కుసుము ( ప్రధాన్ మంత్రి కిసాన్ ఉర్జా సురక్ష పవం ఉతన్ మహాభియాన్) పథకం ద్వారా సోలార్ పవర్ ప్లాంట్స్ ఏర్పాటు చేయుటకు ఉత్సాహము కలిగిన గిరిజన రైతుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నారని ఐటీడీఏ పిఓ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకంలో లబ్ధి పొందగోరు గిరిజన రైతులు ప్రతి సబ్‌స్టేషన్ (ఉప విద్యుత్ కేంద్రము) నుండి 5 కిలో మీటర్ పరిధిలో గల గిరిజన రైతులకు ఈ అవకాశము కలదు.ఉత్సాహము గల రైతులు తేది: 19/01/ 2025 లోగ ప్రాజెక్ట్ అధికారి, డిప్యూటీ డైరెక్టర్ గిరిజన సంక్షేమ శాఖా ఏటూరునాగారం కార్యాలయమంద తమ దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు. తద్వారా గిరిజన రైతులు, తమ భూములను స్వయం సహాయక సంఘంల ద్వారా లీజు కౌలు పొందే అవకాశము కలదు.ఇతర వివరముల కొరకు ఈ క్రింద తెలిపిన ఫోన్ నెంబర్ 9493771102 ను సంప్రదించగలరని తెలిపారు.

# అర్హులందరికి రేషన్ కార్డులు చేరేలా పటిష్ట కార్యాచరణ



**ములుగు, జనవరి 15, ప్రభాతవార్త:**

అర్హులందరికి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు చేరేలా పటిష్ట కార్యాచరణ, 16 నుండి 20 వరకు నిర్వహించనున్న గ్రామ సభలకు జిల్లా ప్రజలు సహకరించేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు.రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించనుందని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పంట వేసినా, వేయక పోయినా అందుతుందని, రైతులు అనవసర అపోహలు పెట్టుకోవద్దని, రైతు భరోసా పథకానికి ఎటువంటి పరిమితులు లేవని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు 12 వేలు పెట్టుబడి సహాయం ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు.భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12 వేలు రూపాయలను అందించనున్నట్లు, ఒక్కో విడతకు 6 వేల చొప్పున రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించనుందని, 202324 సంవత్సరానికి ఉపాధి హామీ క్రింద పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలు గా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ద్వారా సొంత భూమి ఉండి ఇండ్లు లేని కుటుంబాల జాబితాను సిద్ధం చేశామని, జనవరి 16 నుండి 20 వరకు గ్రామ సభలు నిర్వహించి అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని, అర్హుల జాబితా గ్రామాల వారీగా సిద్ధం చేసిన తర్వాత, ఏ గ్రామంలో ఎంత మంది అర్హులకు మొదటి విడత ఇల్లు అందించాలనేది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల ప్రభుత్వ సంక్షేమ పథకాల పై సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులను, ఎం పి డి ఓ లను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని లేదా కలెక్టరేట్లోనీ కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 7109 ను సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

**జనవరి 26 నుంచి నాలుగు నూతన పథకాల అమలు**

**16 నుండి 20 వరకు గ్రామ సభలకు జిల్లా ప్రజలు సహకరించాలి**

**జిల్లా ప్రజలు ఎలాంటి అపోహలను నమ్మొద్దు**

**కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు.**

**నెంబర్ 1800 425 7109 ని సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు**

**జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.**

# 18న జవహర్ నవోదయ విద్యాలయ అర్హత పరీక్ష

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**

**జనగామ టౌన్, జనవరి 15 ప్రభాతవార్త :**



2025-26 సంవత్సరానికి గాను ఆరవ తరగతిలో 80మంది విద్యార్థుల ప్రవేశాలకు జవహర్ నవోదయ విద్యాలయ అర్హత పరీక్షను ఈనెల 18న ఉదయం 11:30 గంటలకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు జిల్లాలోని ఆయా పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటుకు పకడ్బందీగా చర్యలు చేపట్టామని, పరీక్ష కేంద్రాల పర్యవేక్షణకు ఫ్లయింగ్ స్క్వాడ్‌లను నియమించామని వెల్లడించారు.